www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -155 శుక్రవారం 5 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# అండగా నిలుస్తాం

'భారీ వర్షాలతో వచ్చిన వరదల వల్ల పేదలు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. వందేండ్లలో రాని వరద వచ్చింది. వరద పరిస్థితులు తలెత్తినప్పుడు సాధారణంగా అంతా సమసిపోయిన తర్వాత నాయకులు వస్తుంటారు.. కానీ వరదలు సంభవించిన వెంటనే మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేశ్‌షెట్కార్‌ను పంపి పరిస్థితిని అంచనా వేయించా. ఏరియల్ సర్వే చేసి ప్రాథమిక అంచనాకు వచ్చి తక్షణ సాయం అందేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశా. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయడంతో ప్రాణనష్టం వాటిల్లకుండా చూడగలిగాం. వరదలతో నష్టపోయిన వారందరినీ ఆదుకుంటాం. ఎవరూ అధైర్య పడొద్దు అండగా నిలుస్తాం" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి భరోసా కల్పించారు.

## వరద ప్రభావిత ప్రాంతాల సందర్శన -అధికారులకు ఆదేశాలు.. రైతులకు భరోసా

- శాశ్వత ప్రాతిపదికన పనులు చేపడతాం
- పంట నష్టపరిహారం అందజేస్తాం
- ఇండ్లు నష్టపోయిన వారికి ప్రత్యేక కోటా
- సర్వస్వం కోల్పోయిన వారికీ పరిహారం
- కొడంగల్‌తో సమానంగా కామారెడ్డి అభివృద్ధి
- విపత్తుల వేళ అప్రమత్తంగా ఉండాలి
- కామారెడ్డి జిల్లా పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి



**నిజామాబాద్ సెప్టెంబర్: 4 ప్రజావినికిడి:**
గత నెల 28, 29 తేదీల్లో కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రాంతాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం పరిశీలించారు. మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి పర్యటించారు. మొదట లింగంపేట్‌లో కొట్టుకుపోయిన బ్రిడ్జిని, వరదలతో నీట మునిగిన పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నెలకొన్న నష్టాన్నిమిగతాది 2లో...

# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు ఆర్థిక సాయమివ్వండి

ఎఫ్ఆర్‌బీఎం పరిధిని నుంచి తొలగించాలి

: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి



**న్యూఢిల్లీ సెప్టెంబర్: 4 ప్రజావినికిడి:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు ఆర్థిక సాయం అందించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యా నాణ్యత, పిల్లల పోషకాహారం అందించే లక్ష్యంతో ఈ స్కూల్స్ ను ప్రవేశ పెట్టినట్టు తెలిపారు. ఈ మేరకు గురువారం నాడిక్కడ కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను..మిగతాది 2లో...

# కేంద్ర హెూంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దు

- ముందుగా ఖరారైన షెడ్యూల్ ప్రకారం హైదరాబాద్ పర్యటన
- ఆకస్మికంగా పర్యటనను రద్దు చేసుకున్న హెూంమంత్రి
- ఉపరాష్ట్రపతి ఎన్నిక, ఎంపీలతో భేటీ కారణంగా వాయిదా



కేంద్ర హెూంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దయింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఆయన ఈ నెల 6న నగరానికి రావాల్సి ఉండగా, కొన్ని అత్యవసర కార్యక్రమాల కారణంగా ఈ పర్యటన వాయిదా పడినట్లు సమాచారం. ఉపరాష్ట్రపతి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆయన పార్లమెంటు సభ్యులతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దయినట్టు తెలుస్తోంది. ఇదివరకే అమిత్ షా పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ వెలువడినప్పటికీ, చివరి క్షణంలో ఈ మార్పు చోటుచేసుకుంది. ఆయన రాక కోసం ఎదురుచూస్తున్న స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలకు ఇది నిరాశ కలిగించింది.

# జాతీయ విపత్తుగా పరిగణించాలి

## కేంద్ర హౌంమంత్రి అమిత్‌షాకు భట్టి, తుమ్మల విజ్ఞప్తి

- రూ.5,018.72 కోట్లు నష్టంగా ప్రాథమిక అంచనా
- గత, ప్రస్తుత సాయం కింద రూ.16,732 కోట్లు తక్షణమే ఇవ్వాలి
- త్వరలోనే కేంద్ర బృందాలను రాష్ట్రానికి పంపుతాం : అమిత్‌షా



న్యూఢిల్లీ **సెప్టెంబర్: 4 ప్రజావినికిడి:**
తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లిందని, జాతీయ విపత్తుగా పరిగణించి ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. తాజా ప్రాథమిక అంచనా ప్రకారం%ా% రూ.5,018 కోట్లు నష్టం వాటిల్లిందని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. గత విపత్తు, తాజా ప్రకృతి విలయాన్ని పరిగణనలోకి తీసుకొని మొత్తం రూ.16,732 కోట్ల ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి కేంద్ర హౌం శాఖ మంత్రి అమిత్ షాతో భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. అమిత్ షా నివాసంలో దాదాపు అరగంట పాటు సాగిన ఈ భేటీలో మిగతాది 2లో...

# బిల్లులపై వెంటనే నిర్ణయం తీసుకోవాలి



- గవర్నర్లకు మూడు నెలల కాలపరిమితి చాలా ఎక్కువ
- సుప్రీంకోర్టుకు మూడు ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు వెల్లడి

న్యూఢిల్లీ **:సెప్టెంబర్: 4 ప్రజావినికిడి:**
గవర్నర్లకు క్లియరెన్స్ కోసం పంపిన బిల్లులకు వెంటనే ఆమోదం తెలపాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు సుప్రీంకోర్టుకు తెలిపాయి. బిల్లుల ఆమోదం కోసం ఏప్రిల్‌లో న్యాయస్థానం విధించిన మూడు నెలల కాలపరిమితి కూడా చాలా ఎక్కువేనని వివరించాయి. ఈ మేరకు పశ్చిమ బెంగాల్, కర్నాటక, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయి, జస్టిస్ సూర్యకాంత్ మిశ్రా, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.ఎస్ నరసింహ, జస్టిస్ ఎ.ఎస్ చందుర్కార్‌లతో కూడిన ధర్మాసనానికి వాదనలు వినిపించాయి.మిగతాది 2లో...

# జిఎస్‌టి 2.0తో దేశాభివృద్ధి రెట్టింపు



న్యూఢిల్లీ **సెప్టెంబర్: 4 ప్రజావినికిడి:**
జిఎస్‌టి సంస్కరణలతో దేశాభివృద్ధి అభివృద్ధి వేగంగా దూసుకువెళ్తుందని ప్రధాని మోడీ గురువారం అన్నా రు. దేశం సర్వతోముఖాభివృద్ధికి స్వావలంబనకు ము న్ముందు తీసుకునే సంస్కరణల శ్రేణి ఆగబోదని ప్రధాని అన్నారు. జాతీయఉపాధ్యాయు ల అవార్డు విజేతలతో సంభాషిస్తూ ప్రధాని పలు విషయాలను ప్రస్తావించారు. దీపావ ళి. ఛాత్ పండుగకు ముందే జీఎస్టీ సంస్కరణలు అమలు చేస్తామని స్వాతంత్ర దినోత్స వం నాడు ఎర్రకోట వేదికగా ఇచ్చిన మా టను నిలుపుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.మిగతాది 2లో...



# అన్నదాత ఆగ్రహం

## మన గ్రోమోర్‌పై దాడి

- యూరియా బస్తాలు ఎత్తుకెళ్లిన రైతులు
- రాళ్లతో షట్టర్లు ధ్వంసం, బోర్డు చించివేత
- మానుకోటలో ఉద్రిక్త పరిస్థితి
- రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లోనూ యూరియా కష్టాలు

2లో.

# జాగృతిలో చీలిక

- కవితపై తెలంగాణ జాగృతి నేత రాజారాం యాదవ్ తీవ్ర ఆగ్రహం
- తెలంగాణను వ్యతిరేకించే శక్తులకు ఊతమిస్తున్నారని ఆగ్రహం




2లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అండగా నిలుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సీఎంకు వివరించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జీఆర్ కాలనీని సందర్శించి వరద ముంపునకు గురైన కుటుంబాలను కలిసి వారితో మాట్లాడారు.

అనంతరం సీఎం మాట్లాడుతూ.. వరదల సమయంలో ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లడం వల్ల ప్రాణ నష్టం తగ్గిందని తెలిపారు. కామారెడ్డి పట్టణంలో ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలకు జరిగిన నష్టం మరోసారి రాకుండా శాశ్వత పరిష్కారం ఆలోచించాలని ముఖ్యమంత్రి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌కు, సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం 100శాతం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. వరదలతో స్కూళ్లలో చదువుకునే పిల్లలు వారి పుస్తకాలు కోల్పోయారని.. కలెక్టర్ తన ఫండ్స్ కింద తక్షణసాయంగా నిధులు కేటాయించాలన్నారు. స్థానికంగా దాతల సాయం కూడా తీసుకోవాలని సూచించారు. కామారెడ్డిలో బీడీ పరిశ్రమ, ఫార్మా కంపెనీలకు ప్రసిద్ధని, అలాంటి వారిని గుర్తించి కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేతో కలిసి ఒక రోజు సమావేశం నిర్వహించి వారి నుంచి సాయం పొందాలని సూచించారు.

**కొడంగల్ స్థాయిలో కామారెడ్డి అభివృద్ధి..**

కామారెడ్డి నియోజకవర్గాన్ని సైతం కొడంగల్ స్థాయిలో అభివృద్ధి చేయించే బాధ్యత తనదేనని సీఎం స్పష్టంచేశారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా ఉండేందుకు తాను ముందుంటానని తెలిపారు. 103 సంవత్సరాల క్రితం రూ.23 లక్షలతో నిర్మించిన పోచారం ప్రాజెక్టు భారీ వరదలను తట్టుకొని ధృడంగా నిలబడిందని అన్నారు. అధికారులతో సమీక్షించిన తర్వాత వరదసాయం ప్రకటిస్తామని భరోసా కల్పించారు. ఇండ్లు కోల్పోయిన వారికి విపత్తు కింద ప్రత్యేక కోటా ఉంటుందని, ఆ మేరకు ఇండ్లు మంజూరు చేయాలని సూచించారు.

**అధికారుల సమీక్షలో తక్షణ సహాయక చర్యలకు ఆదేశాలు**

పర్యటన అనంతరం కామారెడ్డి కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్షించారు. సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండి నష్ట నివారణా చర్యలు వేగవంతంగా చేపట్టారని అభినందించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలన్నారు. విపత్తు సమయంలో పాలనా యంత్రాంగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి పారదర్శక నివేదికలు రూపొందించి కేంద్రానికి పంపాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు తయారు చేయాలని, విధుల్లో అలసత్వం కనబరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పోచారం డ్యామ్ మరమ్మతు పనులను శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. సమస్యలు వచ్చినప్పుడు మాత్రమే కాకుండా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండే విధంగా జిల్లా యంత్రాంగం పని చేయాలని స్పష్టం చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదల వలన జరిగిన నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కాగా, వరదల్లో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.5లక్షల సాయాన్ని సీఎం అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్‌గాంధీ హన్మంతు, ఎస్పీ రాజేష్ చంద్ర, ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మదన్ మోహన్ రావు, లక్ష్మీకాంతారావు, భూపతిరెడ్డి, కాటిపల్లి రమణారెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత ఆగ్రహం

# మన గ్రోమోర్‌పై దాడి



మహబూబాబాద్/సెప్టెంబర్: 4 **ప్రజావినికిడి:**

అన్నదాత ఆగ్రహం కట్టలు తెగింది.. యూరియా బస్తాలు ఇవ్వకుండా వేధిస్తుండటంతో రైతులు ప్రతిఘటించారు. యూరియా బస్తాలు దాచిపెట్టి ఇతర రాష్ట్రాలకు, బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం మహబూబాబాద్ జిల్లాలో రైతులు మన గ్రోమోర్ షాప్‌పై రాళ్లతో దాడి చేసి అద్దాలు ధ్వంసం చేసి గోదాం తాళాలు పగలగొట్టి యూరియా బస్తాలు ఎత్తుకెళ్లారు. ఇలాగే, రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లోనూ రైతులు రాస్తారోకోలు నిర్వహించి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే..

మహబూబాబాద్‌లోని మన గ్రోమోర్ ఫర్టిలైజర్ షాప్ ముందు మూడు రోజులుగా రైతులు బార్లు తీరుతున్నారు. అయినా యాజమాన్యం యూరియా బస్తాలు ఇవ్వడం లేదు. పైగా రైతులు ఎక్కువగా ఉన్నారని షట్టర్లు వేసి, తాళాలు వేసి ఉంచారు. దాంతో ఆగ్రహించిన రైతులు రాళ్లతో గ్రోమోర్ షాప్‌పై దాడి చేశారు. షట్టర్లను ధ్వంసం చేశారు. బోర్డు చింపి, అద్దాలు పగలగొట్టారు. వందలాదిగా వచ్చిన మహిళా రైతులు రాళ్లతో దాడి చేయడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులు ప్రాణాలు అరచేతులో పెట్టుకుని దూరంగా పరిగెత్తారు. మరి కొంతమంది షాపు వెనుక నుంచి తలుపులు, తాళం పగలగొట్టి గోదాంలోకి జొరబడి యూరియా బస్తాలు ఎత్తుకెళ్లారు. పోలీసులు సైతం ఏమీ చేయలేకపోయారు. చెత్తాచెదారం, టైర్లు తీసుకొచ్చి షాప్ ఎదుట వేసి దగ్ధం చేశారు. రైతుల ఆగ్రహం చూసిన అధికారులు ఎవరూ సంఘటనా స్థలానికి రావడానికి సాహసించలేదు. రెండు రోజుల క్రితం మరిపెడ మండల కేంద్రంలో కూడా రైతులు దాడి చేసి పీఏసీఎస్ గోదాంలో ఉన్న ఎరువుల బస్తాలు ఎత్తుకెళ్లారు.

పలు జిల్లాల్లోనూ యూరియా కష్టాలు..

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంప్ కార్యాలయం ఎదుట హుస్నాబాద్ హనుమకొండ రహదారిపై రైతులు రాస్తారోకో నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో రైతులు రాస్తారోకో నిర్వహించారు. రైతులను పోలీసులు శాంతింపజేయడానికి ప్రయత్నించినా, వారు వెనక్కి తగ్గలేదు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో సొసైటీ వద్ద రైతులు బారులు తీరారు. కాటారం మండల కేంద్రంలోని క్రాంతికుమార్ ఫర్టిలైజర్ దుకాణం వద్ద యూరియా పంపిణీపై ఉద్రిక్తత నెలకొంది. 200 యూరియా బస్తాలు వచ్చినప్పటికీ, స్టాక్ లేదని యజమాని చెప్పడంతో రైతులు ఆందోళనకు దిగారు. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని మల్లారెడ్డిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాము వద్ద తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి రైతులు చెప్పులు లైన్‌లో పెట్టి వేచి ఉన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో.. రైతులు భువనగిరి %-% చిట్యాల రోడ్డులోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద రోడ్డుపై బైటాయించి గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలోని సహకార సంఘం వద్ద వృద్ధురాలు సొమ్మసిల్లి పడిపోయింది.

రాత్రి నుంచి క్యూలో..

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద రైతులు బుధవారం రాత్రి నుంచి క్యూలో ఉండి అక్కడే పడుకున్నారు. ఉదయం టోకెన్లు లభిస్తాయనుకున్న రైతులకు నిరాశే ఎదురైంది. 420 బస్తాల యూరియా ఉంటే.. 1000 మంది రైతులు క్యూలో ఉన్నారు. అధికారులు టోకెన్లు అందించే సమయంలో తోపులాట జరగడంతో నిలిపివేశారు. దీంతో రైతులు ఆందోళనకు దిగారు. చివరకు ముఖ్యమంత్రి బందోబస్తులో ఉన్న ఎస్ఐ లావణ్య వచ్చి.. రైతులను సముదాయించారు. పోలీసులతోనే టోకెన్లను పంపిణీ చేయించారు. మాచారెడ్డి(దోమకొండ) మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయం వద్ద, పాల్వంచ మండలంలోని, ఎల్పుగొండ గ్రామంలోని గోదాం వద్ద గురువారం పంపిణీ చేశారు.

# జాగృతిలో చీలిక

హైదరాబాద్ **సెప్టెంబర్: 4 ప్రజావినికిడి:**

తెలంగాణ జాగృతి సంస్థలో చీలిక ఏ ర్పడింది. బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన కవిత పార్టీకి, ఎంఎల్‌సి పదవికి రాజీనామా చేసిన 24 గంటలు తిరగకముందే ఆమెకు మరో షాక్ తగిలింది. ఆమె స్థాపించిన తెలంగాణ జాగృతి సంస్థ నిట్టనిలువునా చీలిపోయింది. అసలు జాగృతి తమదే అని, తమ వల్లనే ఇంతకాలం సంస్థ ఈ స్థాయికి ఎదిగిందని కవిత మొదటి నుంచి అత్యంత స న్నిహితంగా ఉన్నవాళ్లే ఎదురుతిరిగారు. ఈ మేరకు గురువారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జాగృతిలో ఇంతకాలం కీలకంగా పనిచేసిన మేడే రాజీవ్ సాగర్, మఠం భిక్షపతి,రాజారాం యాదవ్, కొదారి శ్రీను సహా పలువురు ముఖ్య నేతలు ఎంఎల్‌సి కవితపై సంచలన వ్యాఖ్యలు చేశారు.తాము కవితతో నడవడం లేదని ప్రకటించారు. తామంతా కెసిఆర్ వెంటే ఉన్నామని తేల్చిచెప్పారు. ఏళ్ల తరబడి జాగృతి కోసం పనిచేసిన తమతో కనీసం ఒక్కసారి కూడా మాట్లాడకుండా ఏకపక్షంగా కవిత తన సొంత ఎజెండాతో పనిచేస్తున్నారని మండిపడ్డారు. కవిత తీసుకున్న నిర్ణయం వల్ల తమ జీవితాలన్నీ రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు తామంతా బిఆర్ఎస్‌కు అనుబంధంగా ఉన్న తెలంగాణ జాగృతిలో పని చేశామని చెప్పారు. తెలంగాణ జాగృతిపై కవితకు ఎంత హక్కు ఉందో తమకూ అంతే హక్కు ఉందని అన్నారు. అందువల్లనే తాము జాగృతి ఫోటో పెట్టుకుని మాట్లాడుతున్నామని తెలిపారు. తాము కూడా తెలంగాణ జాగృతి పేరుతోనే పని చేస్తామని, అయితే తామంతా కెసిఆర్ కోసం పని చేస్తామని వెల్లడించారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కోసమే తెలంగాణ జాగృతికి పని చేశామని మేడే రాజీవ్ సాగర్ తేల్చిచెప్పారు. 19 ఏండ్లు తమను అన్ని రకాల వినియోగించుకుని, ఇప్పుడు రోడ్డున పడేశారని ఎంఎల్‌సి కవితపై రాజీవ్ సాగర్ నిప్పులు చెరిగారు. కెసిఆర్‌కు వ్యతిరేకంగా కవిత మాట్లాడినప్పటి నుండి తాము తెలంగాణ జాగృతికి దూరం అయ్యామని తెలిపారు. కవిత లేఖ రాసినప్పటి నుండే కెసిఆర్‌కు ఆమె వ్యతిరేకం అయ్యారని, అప్పటి నుండే తాము జాగృతిని దూరం పెట్టామని చెప్పారు. జాగృతి నాయకులం ఎప్పుడూ కెసిఆర్ కోసమే పని చేస్తామని కెసిఆర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కవిత తీసుకున్న నిర్ణయాల వల్ల జాగృతి కోసం పని చేసిన ఎంతో మంది జీవితాలు ఏం అవ్వాలి..? అని ప్రశ్నించారు.

19 సంవత్సరాలు పని చేసిన వారి రాజకీయ భవిష్యత్తు ఏం కావాలి..? అని అడిగారు. కవిత సామాజిక న్యాయం అని అంటున్నారు.. ఆమెకు 2 సార్లు ఎంపీగా, 2 సార్లు ఎంఎల్‌సి అవకాశాలు వచ్చాయని, కానీ కవిత వెనక ఉన్న వారికి సామాజిక న్యాయం జరిగిందా..? అని నిలదీశారు. తాము బిఆర్ఎస్ కోసం పని చేసే తెలంగాణ జాగృతి నాయకులం అని రాజీవ్ సాగర్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా కెసిఆర్ కోసం, తెలంగాణ ప్రజల కోసం పని చేస్తామని తేల్చిచెప్పారు. కెసిఆర్ తీసుకునే ప్రతి నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు. కెసిఆర్ కోసం, బిఆర్ఎస్ పార్టీ కోసం పని చేసే తెలంగాణ జాగృతి.. ఇప్పుడు ఎవరి కోసం పనిచేస్తున్నారు..ఎవరి ఆశయం కోసం పనిచేస్తున్నారు%ౌ%? అని కవితను మేడే రాజీవ్ సాగర్ నిలదీశారు. కెసిఆర్ ఉన్నారు కాబట్టే మేము జాగృతికి పని చేశాం ఇన్నాళ్లు కవితను కుర్చీపై ఉంచి తాము కింద ఉండి పని చేశామని, ఆమె ఏ పిలుపు ఇచ్చినా రాత్రింబవళు ్ల సక్సెస్ చేశామని మేడే రాజీవ్ సాగర్ అన్నారు. కెసిఆర్ ఉన్నారు కాబట్టే తామంతా తెలంగాణ జాగృతికి పని చేశామని తెలిపారు. ఆమె చెప్పిన ప్రతి పనిని చేసుకుంటూ ముందుకు వెళ్లిన తమను ఎందుకు పట్టించుకోవడం లేదని అడిగారు.కవిత మాటను నమ్మి ఆమె వెంట 18 ఏళ్లుగా అనేక మంది నడిచారని, వారందరి జీవితాలు ఏం కావాలని ప్రశ్నించారు. మఠం భిక్షపతి మాట్లాడుతూ.. 18 ఏళ ్లగా కవితతో ప్రయాణం చేసిన తాము ఇవాళ బరువెక్కిన గుండెలతో మాట్లాడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాక్షసపాలన సాగుతోందని మండిపడ్డారు. ఈ పాలన పోయి మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న సందర్భంలో కెసిఆర్ వెన్నంటే ఉంటూ ఉద్యమాలు చేయాల్సిన కవిత.. కాంగ్రెస్, బిజెపికి ఊతమిచ్చేలా వ్యవహరిస్తున్న ఆమె తీరును ఆయన తీవ్రంగా ఖండించారు.అనేక సందర్భాల్లో పస్తులుండి ఆమె చెప్పిన పనులు చేశామని%ౌ% కానీ, ఇప్పుడు తమకు సమాచారం ఇవ్వకుండానే సొంత ఎజెండాతో నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. ఏనాడైనా తమ బాగోగులు కనుకున్నారా..?అని కవితను నిలదీశారు. ఇప్పటికీ అనేక మంది తెలంగాణ జాగృతి నేతలు ఇళ్లలో పూట గడిచే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా ఆమె తమకు ఇచ్చే గుర్తింపు..? అని ప్రశ్నించారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు

# ఆర్థిక సాయమివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ఆమె కార్యాలయంలో కలిసి విజ్ఞప్తులు అందజేశారు. ఈ భేటీలో డిప్యూటీ సీఎంతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. దాదాపు అరగంట పాటు సాగిన ఈ భేటీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, లోన్‌ల రీస్ట్రక్చర్, విద్యా సంస్థలకు కేంద్ర సాయం, ఇతర అంశాలపై చర్చించారు. తెలంగాణ చేపట్టిన కుల గణన సర్వేలో 56.33 శాతం బీసీలు, 17.43 శాతం ఎస్సీ, 10.45 శాతం ఎస్టీలు ఉన్నట్టు తేలిందని వివరించారు. అయితే విద్యా, పోషకాహార రంగాలలో ఫలితాలు తక్కువగా ఉన్నాయని ఈ అసమానతలు తరతరాలుగా పేదరికాన్ని రూపుమాపనివ్వడంలేదన్నారు. ఈ అంతరాలను పరిష్కరించడానికే.. తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విధానాన్ని రూపొందించిందని వివరించారు. ఈ సమగ్ర విద్యా విధానం కోసం రూ.30 వేల కోట్లు అంచనా వ్యయంగా ఉందన్నారు. ఇందులో 105 క్యాంపస్‌ల నిర్మాణానికి రూ.21 వేల కోట్లు, విద్యా రంగంలో అనుబంధ పెట్టుబడులకు రూ.9,000 కోట్లు అంచనా వేసినట్టు తెలిపారు. ఒక్కో స్కూల్‌లో 5 నుంచి12 తరగతుల వరకు దాదాపు 2,560 మంది విద్యార్థులుంటారని చెప్పారు. దాదాపు 2.7 లక్షల మంది విద్యార్థులు ప్రత్యక్షంగా లబ్ది పొందుతారని, ఇదే సందర్భంలో దాదాపు 5,250 పొరుగు ప్రభుత్వ పాఠశాలలకు మద్దతు ఇచ్చే కేంద్రాలుగా పనిచేస్తాయన్నారు. అందువల్ల ఈ స్కూల్స్ ను ఎఫ్ఆర్‌బీఎం పరిమితుల నుంచి మినహాయింపును ఇస్తే.. నిధుల సమీకరణకు మార్గం సగమం అవుతుందని విజ్ఞప్తి చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కూడా అందించాలని కోరారు.

**లోన్లను రీస్ట్రక్చర్ చేయండి** :గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో చేసిన అప్పులకు సంబంధించిన లోన్లను రీస్ట్రక్చర్ చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ను కోరినట్టు డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు.భేటి అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా అధిక వడ్డీతో తీసుకున్న రుణాల పరిమితిని సడలించాలని కోరినట్టు చెప్పారు. ఇందుకోసం లోన్ రీస్ట్రక్చరింగ్ చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. అలాగే రాష్ట్రంలో పామాయిల్ పెద్ద మొత్తంలో సాగువుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో దిగుమతి సుంకం సమస్యగా మారిందన్నారు. పామాయిల్ గెలలకు టన్నుకు రూ. 25 వేల కనీస మద్ధతు ధర కల్పించేలా దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని మంత్రి కోరినట్టు చెప్పారు. తద్వారా రాష్ట్రంలో పామాయిల్ సాగు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని వివరించారు.

# జాతీయ విపత్తుగా పరిగణించాలి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, కేంద్ర ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ ఉన్నారు. ఈ సందర్భంగా వరద నష్టంగాపై ప్రాథమిక అంచన నివేదిక, వినతిపత్రం అందజేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తెలంగాణలో పంట, ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందని వివరించారు. కేంద్రం తక్షణమే సాయం అందించాలని కోరారు. ఆగస్టు 25 నుంచి 28 మధ్య తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయని వివరించారు. ప్రధానంగా కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో వరదలు సంభవించి భారీ నష్టం జరిగిందన్నారు. ఈ జిల్లాల్లో మౌలిక సదుపాయాలకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని, రాష్ట్రంలో ఇప్పటి వరకు నమోదైన వర్షపాతం సాధారణం కంటే 25 శాతం అధికంగా ఉందని అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు. ఎనిమిది జిల్లాల్లో 65 నుంచి 95 శాతం అదనపు వర్షపాతం నమోదైందని వివరించారు. వర్షాలు కొనసాగుతూనే ఉండటంతో మనుషులతో పాటు మూగ జీవులు, పశువులు ప్రాణాలు కోల్పోయాయన్నారు. అలాగే ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్తులు, పంట పొలాలకు నష్టం వాటిల్లిందన్నారు.గతంలోనూ రాష్ట్రంలో భారీ వర్షాలతో జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు కేంద్రం సహకరించలేదని గుర్తు చేశారు. గతేడాది ఖమ్మం, పరిసర జిల్లాల్లో భారీ వర్షాల కారణంగా భారీ నష్టం జరిగిందన్నారు. వరద నష్టం కింద రాష్ట్రానికి రూ.11,713 కోట్ల ఆర్థికసహాయం కోరినప్పటికీ%ౌ% కేంద్రం నుంచి నిధులేమీ ఇవ్వలేదని తెలిపారు. ప్రభుత్వ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోకుండా%ౌ% కేవలం సాధారణ నిధులే విడుదలయ్యాయని గుర్తు చేశారు. దీంతో పరిస్థితులు చక్క దిద్దడంలో, పునర్నిర్మాణంలో ఇబ్బందులు తలెత్తాయని అమిత్ షాకు వివరించారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని గతంలో కోరిన రూ.11,713 కోట్లతోపాటు తాజాగా ప్రాథమిక అంచనా ప్రకారం%ౌ% రూ.5,018 కోట్లు మొత్తం కలిపి రూ.16,732 కోట్లను కేంద్రం తక్షణమే విడుదల చేయాలని డిప్యూటీ సీఎం నేతత్వంలోని బృందం అమిత్ షాకు విజ్ఞప్తి చేసింది.

# బిల్లులపై వెంటనే నిర్ణయం తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

కర్నాటక, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉండగా.. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పరిపాలిస్తున్న విషయం విదితమే.

బిల్లులకు సమ్మతి తెలియజేసే విషయంలో గవర్నర్లు, రాష్ట్రపతికి సుప్రీంకోర్టు మూడు నెలల గడువు విధించటంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇప్పటికే అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం విదితమే. అసలు రాష్ట్రపతికి గడువు నిర్దేశించే అధికారం న్యాయస్థానాలకు ఉన్నదా? అని ప్రశ్నిస్తూ.. దీనిపై స్పష్టత ఇవ్వాలని సుప్రీంకోర్టుకు ముర్ము సూచించారు. దీంతో రాష్ట్రపతి రిఫరెన్స్‌పై సుప్రీంకోర్టు సీజేఐ బి.ఆర్ గవాయి నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం విచారణ ప్రారంభించింది. ఈ రిఫరెన్స్‌పై న్యాయస్థానం కేంద్రం, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు జులైలో నోటీసులు జారీ చేసింది. అయితే రాష్ట్రపతి రిఫరెన్స్‌పై జరిగిన విచారణ సందర్భంగా ఈ మూడు రాష్ట్రాలూ తమ వాదనలను వినిపించాయి. ప్రజల అభీష్టాన్ని గవర్నర్ల ఇష్టాయిష్టాల బలిపీఠానికి వదిలేయలేమని స్పష్టం చేశాయి. గవర్నర్ వంటి ఉన్నత రాజ్యాంగ అధికారం బిల్లులను ఆమోదించే విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరి స్తుందని రాష్ట్రా లు భావించాలని కేంద్రం కోరుకుంటే.. అదే మర్యాదను ఉన్నత రాజ్యాంగ అధికారం కలిగిన శాసన సభలకూ విస్తరించాలని మూడు రాష్ట్రాలు కోరాయి

# జిఎస్‌టి 2.0తో దేశాభివృద్ధి రెట్టింపు

(మొదటి పేజీ తరువాయి)

జీఎస్టీ లో చేపట్టిన సంస్కరణలు, కొత్త పన్ను రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అంటే దసరా ఉత్సవాలు మొదటి రోజునుంచి అమలు లోకి వస్తాయని మోదీ అన్నారు. బీహార్ లో అతి ముఖ్యమైన పండుగల్లో ఛాత్ పండుగ ఒకటి. ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరుగనున్నాయి. కాగా, దీపావళి, దసరా నవరాత్రులు దేశవ్యాప్తంగా జరిగే పండుగలు. సామాన్య ప్రజలకు ధరల భారం తగ్గించే విధంగా జిఎస్టీ విధానంలో సంస్కరణలు చేపట్టి కేవలం రెండు స్లాబ్ ల విధానంపై జిఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకున్న మర్నాడు ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు సామాన్యులపై అధిక పన్నులు విధించి వారి జీవితాలను దుర్భరం చేశాయని ప్రధాని విమర్శించారు.వ్యవసాయం, వ్యవసాయానికి సంబంధించిన వస్తువులు, సామాన్యులకు అవసరమైన నిత్యావసర వస్తువులు, ఔషధాలపై ఇక ముందు ధరలు తగ్గనున్నాయని ఆయన అన్నారు. జీఎస్టీ సంస్కరణలను దేశ ఆర్థికవ్యవస్థకు పంచరత్న(ఐదు రత్నాలు)గా పోల్చారు. సరళమైన పన్నువ్యవస్థ, పౌరులకు మెరుగైన, నాణ్యమైన జీవనం, దేశంలో వృద్ధికి ప్రోత్సాహం, పెట్టుబడులు పెంచడం ద్వారా ఉద్యోగాలను ప్రోత్సహించడం, వ్యాపారాలను సులభతరం చేయడం ద్వారా దేశంలో ఫెడరల్ వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ పంచరత్నాలుగా పేర్కొన్నారు. భారతదేశాన్ని స్వావలంబన దిశగా నడిపేందుకు తదుపరి తరం సంస్కరణలను చేపట్టడం కీలకమని ప్రధాని తెలిపారు. బుధవారం జీఎస్టి కౌన్సిల్ ఆమోదించిన సంస్కరణల వల్ల సామాన్యులకు అవసరమైన రొట్టెలు, పరాటా నుంచి, కొబ్బరినూనెలు, ఐస్ క్రీమ్ ల నుంచి టీవీల వరకూ వినియోగవస్తువుల ధరలు తగ్గుతాయి. జీవిత, ఆరోగ్య బీమాపై పన్నులు పూర్తిగా తొలగి పోతుందని పేర్కొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఎలికట్ట గ్రామంలో పలు వినాయక నిమజ్జన కార్యక్రమాలకు హాజరైన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నిమజ్జన వేడుకల్లో ఆటపాటలతో అలరించిన ఎమ్మెల్యే - మహిళలతో బతుకమ్మ.. యువతతో క్రేజీగా స్టెప్పులు**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**గణేష్ ఆరాధనను ఒక గొప్ప సామాజిక పండుగగా మార్చి అనాటి స్వాతంత్ర ఉద్యమం వెనుక ఎంతో గొప్ప ప్రణాళిక రచించారని, స్వాతంత్రం సిద్ధించడంలో గణేష్ పండుగ కూడా ఎంతో కీలకమని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ గొప్పగా కొనియాడారు.
ఫరూక్ నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో భగత్ సింగ్ యూత్ అదే విధంగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నిమజ్జనం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శంకర్ తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విభజన సంబరాలు ఆటపాటలతోప్రజలను ఆకట్టుకున్నారు.ఓవైపు మహిళలతో బతుకమ్మ ఆటల్లో ఉత్సాహంగా పాల్గొనగా మన వైపు యువతతో కలిసి కేరింతలు వేస్తూ నిమజ్జనం వేడుకల్లో స్టెప్పులు వేశారు. అనంతరం విభజన కార్యక్రమాలను ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ,1893లో బాలగంగాధర్ తిలక్ బ్రిటిష్ వారి పాలనకు వ్యతిరేకంగా హిందువులను ఏకం చేయడానికి, సమాజాన్ని సమీకరించడానికి మార్గాలను అన్వేషించారనీ గుర్తు చేశారు.భారతీయ సంస్కృతిలో పాతుకుపోయిన ఈ పండుగ ద్వారా ఆయన ఈ లక్ష్యాలను సాధించారనీ దీనిని ఒక సామూహిక ఉత్సవంగా మార్చారన్నారు.బ్రిటిష్ పాలనపై ప్రజలలో వ్యతిరేకతను సృష్టించడానికి,సామాజిక సమైక్యతను పెంపొందించడానికి ఆయన ఈ పండుగను ఎంతో గొప్పగా చేశారని పేర్కొన్నారు.
గణేష్ పండుగను బహిరంగంగా జరుపుకోవడం ద్వారా ప్రజలు ఒకచోట చేరి,జాతీయవాద భావాలను పంచుకునే అవకాశం లభించిందనీ,వ్యక్తిగత పూజగా ఉన్న గణేష్ ఆరాధనను,పెద్ద ఎత్తున సామూహిక ఉత్సవంగా మార్చి,సామాజిక,రాజకీయ అవగాహన పెంచే వేదికగా దీనిని తీర్చిదిద్దారనీ అందుకే సమాజంలో గణేష్ చవితి వచ్చిందంటే గ్రామాల్లో ఎంతో సందడి నెలకొంటుందని ఐక్యమత్యం వెల్లి విరుస్తుందని కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతూ ఐక్యమత్యాన్ని చాటుతాయని తెలిపారు.సామాజిక సమానత్వంలో ఇంతకంటే గొప్ప పండుగ మరొకటి లేదని అన్నారు.

## గణేష్ నవరాత్రుల తొమ్మిదవ రోజు సందర్భంగా,షాద్ నగర్ పట్టణంలోని సీఎస్కే కాలనీ గ్రీన్ విలాస్ లో రికార్డు ధర పలికిన స్వామివారి లడ్డు

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పట్టణంలోని సీఎస్కే గ్రీన్ విల్లాస్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం, సంప్రదాయంగా లడ్డూ వేలంపాట కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో అనేకమంది ప్రముఖులు,కాలనీవాసులు పోటాపోటీగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పెద్ద లడ్డూను సీఎస్కే కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బంటార మహేష్ గౌడ్ ?2,22,000/- (రెండు లక్షల ఇరవైరెండు వేల రూపాయలు) కు సొంతం చేసుకున్నారు.
చిన్న లడ్డూను ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రసన్న కుమార్ ?85,000/- (ఎనభై ఐదు వేల రూపాయలు) కు సొంతం చేసుకున్నారు.





తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న కలశం మరియు కండువను సీఎస్కే కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి భాగ్య భూషణ్ ?10,000/- (పది వేల రూపాయలు) కు కైవసం చేసుకున్నారు.
ఈ వేలంపాట కార్యక్రమం సీఎస్కే కాలనీ చరిత్రలోనే తొలిసారి ఇంతటి స్థాయిలో జరగడం విశేషం.కాలనీవాసులు దీన్ని ఒక అభివృద్ధి యొక్క మొదటి మైలురాయిగా భావించి,ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# జిల్లా మహాసభకు పెద్ద ఎత్తున జర్నలిస్టు తరలి రావాలి

**అత్యంత వైభవంగా జిల్లా మహాసభలను నిర్వహిద్దాం**

**ఈనెల 26న జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి**

**ఆహ్వాన కమిటీ చైర్మన్ సురేష్**

**టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు**




**ప్రజావినికిడి,(మహేశ్వరం):**
ఈనెల 26 న మహేశ్వరం నియోజకవర్గంలో జరిగే టి డబ్ల్యూ జేఎఫ్ జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని పెద్ద ఎత్తున జిల్లా నుండి జర్నలిస్టులను తరలించాలని జిల్లా మహాసభ కమిటీ చైర్మన్ సురేష్ టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం కొత్తూరు గేటు వద్ద మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు తడక నర్సింహా,కార్యదర్శి సురేందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆహ్వాన కమిటీ చైర్మన్ సురేష్,టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా మహాసభలను మహేశ్వరం నియోజకవర్గంలో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక జర్నలిస్టు నిరంతరం కృషి చేయాలని దాంతోపాటు కొత్త సభ్యులను యూనియన్ లో చేర్పించుకుంటూ సంఖ్యా బలం పెంచుకుంటూ సంఘం అభివృద్ధితోపాటు జిల్లా మహాసభలను చరిత్రలో నిలిచిపోయే విధంగా ఘనంగా నిర్వహించాలని ఈ మహాసభలకు జిల్లా మంత్రులు ఐఏఎస్ ఆఫీసర్లు వివిధ రంగాల నుండి విఐపి లను ఆహ్వానించడం జరుగుతుంది కావున ఈ మహాసభలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసుకుంటూ ఘనంగా నిర్వహించడానికి జర్నలిస్టులు అందరూ కృషి చేయాలని కోరారు. టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జర్నలిస్టులు ఐక్యమత్యంగా కలిసి పని చేసుకుంటూ ముందుకు సాగాలని జిల్లా మాసభలు విజయవంతం అయ్యేవరకు ప్రతి వారికి కేటాయించిన పని పూర్తి చేసి విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బాలాపూర్, కందుకూరు, మహేశ్వరం,సరూర్నగర్ మండలాల నుండి ప్రింట్ మీడియా ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 11న ప్రసాద్ సినీ థియేటర్లో ప్రత్యేక ప్రదర్శనగా రజాకార్ సినిమా

**తెలంగాణ గవర్నర్ బిష్ణు దేవ్ వర్మ ఆహ్వానం**

**ఆహ్వానించిన తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్ సి అంజిరెడ్డి,కన్వీనర్ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి**





**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
తెలంగాణ గవర్నర్ శ్రీ బిష్ణు దేవ్ వర్మ ను తెలంగాణ విమోచన కమిటీ సభ్యులు,విమోచన కమిటీ చైర్మన్ శ్రీ సి.అంజి రెడ్డి,ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో కలుసుకున్నారు. వారితో పాటు కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి,గూడూరు నారాయణ్ రెడ్డి,గోలి మధుసూదన్ రెడ్డి,పి. విక్రం రెడ్డి,నందకం దివాకర్, పాతూరి కరుణా పాల్గొన్నారు. సభ్యులు గవర్నర్ గారికి 17 సెప్టెంబర్ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా,నిజాం నియంతృత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాట చరిత్ర ఆధారంగా రూపొందిన "రజాకార్" సినిమాను సెప్టెంబర్ 11న ప్రసాద్ సినీ థియేటర్లో ప్రత్యేక ప్రదర్శనగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రముఖులను కూడా ఆహ్వానిస్తామని,విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తెలిపారు.

## గణపయ్యకు పూజలు చేసిన మురళీకృష్ణ



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):**
అంబర్పేట నియోజకవర్గం నల్లకుంటలో గణపతికి ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం నల్లకుంటలో ప్రతిష్టించే వినాయక మండపంలో పూజలు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ఇక్కడ భక్తులు అధిక సంఖ్యలు వచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకుంటారని కొనియాడారు.ఇక నిర్వహించే అన్నదానంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరిస్తారని తెలిపారు.

## ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకున్న హుస్సేనీ




**ప్రజావినికిడి, (నాంపల్లి):**
పవిత్ర ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్)ని జిల్లా సంఘం నాంపల్లి టీఎన్జీవోస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కుమార్,కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా కార్యవర్గ సభ్యులు,ఇతర నాయకులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విక్రమ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ హుస్సేనీ పవిత్ర ఉమ్రా యాత్రలో ఉన్నప్పటికీ, సెప్టెంబర్ 1న నిర్వహించిన పెన్షన్ విద్రోహ దినోత్సవానికి విశేషంగా సహకరించారని కొనియాడారు. తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి,హైదరాబాద్ జిల్లాకు ఆయన అందించిన సహకారం, ఆర్థిక సహాయానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఈ కార్యక్రమానికి సహకరించాల్సిందిగా యూనిట్ అధ్యక్షులకు, కార్యదర్శులకు స్వయంగా ఫోన్ చేసి విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు.అనంతరం డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ పవిత్ర కాబా ప్రార్థనా స్థలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి కార్యవర్గం, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్,అలాగే తెలంగాణ ఉద్యోగులు, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా అల్లాహ్‌ను ప్రార్థించినట్లు తెలిపారు.ఇటీవల వరదల వల్ల దెబ్బతిన్న తెలంగాణ ప్రజలు త్వరగా కోలుకోవాలని కోరుకున్నానని పేర్కొన్నారు. కార్యక్రమములో జిల్లా కోశాధికారి జే. బాలరాజ్, అసోసియేట్ అధ్యక్షుడు కే.ఆర్. రాజ్ కుమార్ కార్యవర్గం సభ్యులు ముఖీమ్ ఖురేషి,వైదిక్ శస్త్ర,శ్రీధర్,నాలుగవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం మాజీ అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్,ముస్తఫా, వహీద్,సోఫియాన్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## సేవరేజ్ పనులను పర్యవేక్షించిన రోహిత్



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** అంబర్ పేట్ గోల్నాక డివిజన్ ప్రాంతంలోని వివిధ డ్రైనేజ్,సేవ రేజ్ పనులను వాటర్ వర్క్స్ సేవరేజ్ ఏఈ రోహిత్ తో అంబర్ పేట్ గోల్నాక డివిజన్ ప్రెసిడెంట్ మైనారిటీ ఇన్చార్జ్ మహమ్మద్ ఫరీదిద్దీన్ కలసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డివిజన్లోని పలు సమస్యలను వివరించారు. సానుకూలంగా ఏఈ రోహిన్ స్పందించి తక్షణమే పనులను చేపడతామని అలాగే పెండింగ్ లో ఉన్న పనులను కూడా పూర్తి చేస్తామని తెలిపారు.

## విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించే దేవుడు వినాయకుడు

**మునిసిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**



**ప్రజావినికిడి,(కొత్తూరు):**సర్వ విఘ్నాలను తొలగించి సకల శుభాలను కలిగించే దేవుడు, భాద్రపద శుద్ధ చవితి నుండి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకుని గంగమ్మ ఒడికి చేరే ఆ గణనాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కొత్తూరు మునిసిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు.
కొత్తూరు పట్టణంలోని న్యూ భరత్ నగర్ కాలనిలోని భరత్ యూత్ అసోసియేషన్ గణేష్ మండపాన్ని మునిసిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ సందర్శించుకుని మండపంలో ప్రతిష్టించబడిన గణనాథునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నందుకు భరత్ యూత్ అసోసియేషన్ సభ్యులు సంతోషంతో వారిని శాలువలతో సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో భరత్ యూత్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మణ్, కౌన్సిలర్ బ్యాగరి ప్రసన్నలత యాదయ్య,రాఘవేందర్,ఇప్పల్ల యాదయ్య,సుమన్,రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# జర్నలిస్టులారా.. సమస్యలపై కదం తొక్కుదాం..

## మహాసభ నిర్వహణ కమిటీ చైర్మన్ చిలివేరు సురేష్..

## టిడబ్ల్యూజేఎఫ్ షాద్ నగర్ నియోజకవర్గ సమావేశంలో వక్తల పిలుపు..

**హాజరైన మహాసభ నిర్వహణ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి, ఉపాధ్యక్షులు శేరిబాయి గణేష్, సహాయ కార్యదర్శి సైదులు..**

**జెపి దర్గాలో రంగారెడ్డి జిల్లా 3వ మహాసభ సన్నాహక సభ విజయవంతం.. షాద్ నగర్ నియోజకవర్గ నలుమూలల నుంచి హాజరైన జర్నలిస్టులు..**




















**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
సమైక్యంగా ఉందాం.. సమస్యలు పరిష్కరించుకుందాం.. జర్నలిస్టులారా.. సమస్యలపై కదం తొక్కుదాం రండి చర్చించుకున్న సమస్యలను సాధించుకుందాం.. కలిసిమెలిసి అడుగు ముందుకు వేసి జర్నలిస్టుల ఐక్యతను చాటుదాం..అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నాయకులు పిలుపునిచ్చారు. కొత్తూరు మండలంలోని జహంగీర్ పీర్ దర్గాలో గురువారం నియోజకవర్గ జర్నలిస్టుల సమావేశం జరిగింది.వచ్చే నెల 26న జరగనున్న రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ 3వ మహాసభలకు సంబంధించి సన్నాహక సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ జర్నలిస్టులు తమ సమస్యలు వివరించగా, వాటిపై పోరాటం సాగిస్తామని జిల్లా నాయకులు వెల్లడించారు. అనంతరం దర్గాకు టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, కార్యదర్శి నరేష్ కందూర్ నైవేద్యం, దట్టిలను జహంగీర్ పీర్ బాబాకు సమర్పించారు. రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభ సమన్వయ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి,జిల్లా కార్యదర్శి సైదులు, సమన్వయ కమిటీ సలహాదారులు ఎండి ఖాజాపాషా (కేపి), జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జర్నలిస్టు సీనియర్ నేతలు లట్టుపల్లి మోహన్ రెడ్డి, లక్కాకుల రమేష్ కుమార్,సరాపు రమేష్ కుమార్, టంగుటూరు సంజయ్ కుమార్,కస్తూరి రంగనాథ్,అప్సర్, మన్సూర్ అలీ ఖాన్,సాయి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### పోరాటానికి ఇది తొలి అడుగు

**సిలివేరు సురేష్, మహాసభ కార్య నిర్వాహణ కమిటీ చైర్మన్**

టిడబ్ల్యూజేఎఫ్ పోరాటానికి ఇది తొలి అడుగు మాత్రమే అని, భవిష్యత్తులో పోరాటాల ద్వారా సాధించాల్సింది ఎంతో ఉందని మహాసభ నిర్వహణ కమిటీ చైర్మన్ సిలివేరు సురేష్ అన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలన్నీ తమ దృష్టిలో ఉన్నాయని ఒక్కొక్కటిగా వాటిని పరిష్కరించేందుకు అడుగు ముందుకు వేస్తామని అన్నారు. వచ్చేనెల జరగనున్న రంగారెడ్డి జిల్లా 3వ మహాసభల్లో అన్ని విషయాలు చర్చకు వస్తాయని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. భవిష్యత్తులో చేయబోయే పోరాటాలకు జిల్లా మహాసభలతో శ్రీకారం చుట్టబోతున్నామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

### జర్నలిస్టు సమస్యలపై పోరాడాలి

**మహాసభ నిర్వహణ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి**

జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు సాగాలని మూడవ మహాసభ నిర్వహణ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస చారి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అనేక ఏళ్లుగా అనేక నియోజకవర్గాల్లో జర్నలిస్టుల సమస్యలు ఎప్పటిలాగే మిగిలిపోయాయని ప్రస్తుతం సమస్యల సాధన దిశగా ముందుకు సాగాల్సిన తరుణం ఆసన్నమైందని సూచించారు. రంగారెడ్డి జిల్లాలో ఒక బలమైన సంఘాన్ని నిర్మించి తద్వారా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక సమస్యలను ప్రధాన ఎజెండాలుగా చేర్చి ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాస్థాయి మహాసభలను పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు జర్నలిస్టులు కదం తొక్కాలని పిలుపునిచ్చారు.

### మౌనంగానే ఎదుగుదాం..

**శేరిభాయి గణేష్, జిల్లా ఉపాధ్యక్షుడు**

జర్నలిస్టుల సమస్యలపై మనం కలిసికట్టుగా చేసే పోరాటానికి ఎలాంటి ప్రచారం అవసరం లేదని,మౌనం గాని పోరాటాన్ని మొదలుపెట్టి సమస్యలను సాధించుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు షేరిబాయి గణేష్ అన్నారు.జర్నలిస్టుల ప్లాట్ల సమస్యలు మొదలుకొని చాలా సమస్యలు పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. కొంతమంది ఇతర సంఘాల నాయకులు మనం చేసే ప్రతి పనికి అడ్డు తగిలి దెబ్బతీయాలనే ప్రయత్నం చేస్తుంటారని, స్థానికంగా ఇలాంటి రాజకీయాలు చాలా ఉంటాయని ఆయన అన్నారు.కాబట్టి జర్నలిస్టులు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.జిల్లా మహాసభలు జర్నలిస్టుల సమస్యలను పరిష్కారం దిశగా తీసుకు వెళ్లేందుకు రాష్ట్రస్థాయిలో కృషి జరుగుతుందని ఆయన వెల్లడించారు. నాయకులు చెబుతున్నట్టుగా జర్నలిస్టుల సంఖ్య అధికంగా ఏమీ లేదని, ప్రభుత్వ గుర్తింపు కార్డులో ఉన్న జర్నలిస్టులు తక్కువ సంఖ్యలోనే ఉన్నారని ఆయన అభిప్రాయపడ్డారు. పోరాటాలతో ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని ఆయన స్పష్టం చేశారు.

### ఒక్కటిగా ఉంటేనే విజయం..

**సీనియర్ జర్నలిస్ట్ మోహన్ రెడ్డి**

పాత్రికేయులు అందరూ ఒక్కటిగా ఉండి పోరాడితేనే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని సీనియర్ జర్నలిస్ట్ ఎల్ మోహన్ రెడ్డి అన్నారు. జర్నలిస్టులు కేవలం వృత్తిని మాత్రమే నమ్ముకోకూడదని, ఇతర పనుల ద్వారా డబ్బులు సంపాదించుకోవాలని సూచించారు.ఇక జర్నలిస్టు సంఘం నాయకులు పాత్రికేయులకు ప్లాట్ల విషయంలో పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఆరోగ్యకారులు ప్రతి ఒక్కరికి ఇప్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టుల తరఫున పోరాడటానికి నిరంతరం ముందుంటానని స్పష్టం చేశారు.జిల్లా మహాసభలు విజయవంతం చేయడంలో తమ వంతు పాత్ర పోషిస్తామన్నారు.

### నిరంతరం అందరికీ అండగా ఉంటా.. : జర్నలిస్ట్ కేపీ

జర్నలిస్టులకు అన్యాయం జరిగితే సహించే ప్రశ్నలేదని, నిరంతరం జర్నలిస్టులకు అండగా ఉండి వారి సమస్యల కోసం పోరాటం చేస్తానని జర్నలిస్టు ఏపీ అన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టు మిత్రులు విలువలతో ఉంటే ఎవరు ఏమి చేయలేరని ఆయన అన్నారు.అయితే క్రమశిక్షణగా ఉండి ఇలాంటి కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగించడం ద్వారానే అవతలి వ్యక్తులను భయపెట్టగలమని, సమస్యలను సాధించుకోగలమని స్పష్టం చేశారు. జర్నలిస్టులందరూ క్రమశిక్షణతో ముందుకు సాగి పరిష్కారాలు వెతుక్కునే దిశగా పోరాటం చేయాల్సి ఉంటుందని,సంఘం నిరంతరం వారికి అండగా ఉండి వారి పోరాటాన్ని ముందుకు నడిపిస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభ నిర్వహణ కమిటీ చైర్మన్ చిలువేరు సురేష్, సలహాదారులు ఎండి ఖాజా బాషా కెపి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు శేరిబాయి గణేష్, టిడబ్ల్యూఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు,జిల్లా ఉపాధ్యక్షులు లక్కాకుల రమేష్ కుమార్, ఆంజనేయులు,మన్సూర్ అలీ ఖాన్, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరేష్,సీనియర్ జర్నలిస్టులు ఎల్. మోహన్ రెడ్డి,భవాని వేణుగోపాల్,సంజీవ్ కుమార్,రంగనాథ్, మహాసభ నిర్వహణ ప్రచార కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి,డివిజన్ ఉపాధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, వెంకటయ్య, నాయకులు లక్ష్మణ్, రామకృష్ణ,వహీద్, గోపాల్,ఆనంద్, ప్రభాకర్,నరేందర్ గౌడ్,అప్సర్ భాయ్, చందు,సాయినాథ్ రెడ్డి,కృష్ణ,రవితేజ, నందిగామ యాదయ్య, బాలు,రవి, చంద్రశేఖర్,వెంకటేష్, కొత్తూరు మండల విలేకరులు శ్రీనివాస్ గౌడ్,చౌదర్ గూడా రుక్కయ్య, కేశంపేట మండలం నుండి అశోక చక్రవర్తి, ఆంజనేయులు,రమేష్ గౌడ్,రమణ గౌడ్, డి.శంకర్,బూర్గుల రమేష్,నరేందర్, భాస్కర్,ఇక్బాల్, అర్షద్,మాస్లియోదిన్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రీమ్ ల్యాండ్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన లక్ష్మీ గణపతి హెూమం

**హెూమం మహెూత్సవంలో పాల్గొన్న భాస్కర్ రెడ్డి దంపతులు బద్రి దంపతులు**

**గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులు**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ 6వార్డులో డ్రీమ్ ల్యాండ్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన లక్ష్మీ గణపతి హెూమం అనంతరం ప్రతిష్టించిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భాస్కర్ రెడ్డి దంపతులు,బద్రి దంపతులు, అనంతరం వారు మాట్లాడుతూ, 9 రోజులు పూజలు అందుకున్న గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గౌతం, రాహుల్ రోహిత్,అభి,ఫణీంద్ర, కౌశిక్ రెడ్డి,అంకిత్, గోపి.నిర్వాహకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లి, విశ్వనాధపురం, చెరుకుపల్లి, గంగన్నగూడ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించండి

**డిపో మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేసిన బిజెపి నాయకులు**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నియోజకవర్గ పరిధిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొందుర్గు మండలం వెంకిర్యాల తాత్కాలిక బ్రిడ్జి పూర్తిగా తెగిపోవటం వల్ల బస్సుల రాకపోకలు నిలిచిపోయాయని, పేద విద్యార్థులు, రైతులు,ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తంగళ్ళపల్లి, విశ్వనాధపురం, చెరుకుపల్లి, గంగన్నగూడ మీదుగా కొందుర్గుకు ఉదయం,సాయంత్రం రెండు పూటలా బస్సు సౌకర్యాన్ని కల్పించాలని షాద్ నగర్ డిపో మేనేజర్ ఉష కు విజ్ఞప్తి చేసి, వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు.ఈ కార్యక్రమంలో బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు గుండేటి శివారెడ్డి,మండల నాయకులు ఎర్ర రవి,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ రిటైర్డ్ పెన్షన్ ఆఫీసులో రంగారెడ్డి జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అడ్వాన్స్ గా ఉపాధ్యాయుల దినోత్సవం



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేయడం జరిగింది రంగారెడ్డి డీ టీ బీ సి సంఘం అధ్యక్షుడు శ్రీ మహేష్, ఎస్ టి ఓ వియుసిఈ ప్రెసిడెంట్ హైస్కూల్ జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హెచ్ఎం శ్రీమతి పద్మనాళి, పాల్గొని ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులకు 1.శ్రీమతి డి లతాదేవి, జడ్పిహెచ్ఎస్ పాపిరెడ్డి గూడ జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ శ్రీమతి శైలజ జడ్.పి.హెచ్.ఎస్ కుంట హై స్కూల్ సత్య%శీ%కి, ఉపాధ్యాయులకు సన్మానం చేయటం జరిగినది.బీసీ ఉద్యమ ఐక్యతను ఉపాధ్యాయ రంగంలో అభివృద్ధి చేయాలని అధ్యక్షుడు మహేష్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు రిటైర్డ్ మార్కెట్ చైర్మన్ వీరాంజనేయులు గౌడ్, డిస్టిక్ కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ డి. గోపాల్ నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## మెరుగు సువర్ణ భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం





**(ప్రజా వినికిడి)అబ్దుల్లాపూర్ మెట్టు :** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కవాడి పల్లి గ్రామంలో బాపూజీ యువజన సంఘం గణేష్ మండపం వద్ద మెరుగు సువర్ణ భాస్కర్ యాదవ్ ఆధర్వంలో 800 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అన్నదాన ప్రభు మాట్లాడుతూ. అన్నదానం చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని వినాయకుని ఆశీస్సులు మా కుటుంబం పై ఎల్లప్పుడూ ఉండాలని మరియు గ్రామ ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నాను అని ఈ కార్యక్రమానికి వచ్చిన జడ్పిటిసి మాజీ సర్పంచులకు వైస్ ఎంపీపీ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన మండల మాజీ జెడ్పిటిసి బింగి దేవదాసు గౌడ్. మండల మాజీ వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి. బండ రావిరాల మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి. కవాడి పల్లి గ్రామ మాజీ సర్పంచ్. దూసరి యాదయ్య. మునికుంట్ల శ్రీధర్ గౌడ్. సాంబ. మెరుగు బాబు యాదవ్. రాజు యాదవ్. రాము యాదవ్. గ్రామ ప్రజలు మహిళలు యువకులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జడ్చర్ల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత

## అనిరుధ్ రెడ్డికి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా,- హామీ ఇచ్చిన మంత్రి వాకిటి శ్రీహరి

**అనిరుధ్ రెడ్డి పనితీరుపై ప్రశంసలు కురిపించిన మంత్రి**

**జడ్చర్లలో అగ్నిమాపక కేంద్ర భవనం,సెట్విన్ శిక్షణా కేంద్రాలను మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**





**ప్రజావినికిడి,(జడ్చర్ల):సెప్టెంబర్ 4:** తాను రాష్ట్ర మంత్రి కావాలని అందరికంటే ముందుగా కోరుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి తాను మంత్రి అయితే తన శాఖలకు సంబంధించిన నిధుల్లో ముందుగా జడ్చర్లకు ప్రాధాన్యతను ఇస్తానని హామీ ఇచ్చానని రాష్ట్ర పశు సంవర్ధక,క్రీడలు,యువజన సర్వీసుల శాఖామంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు.ఇచ్చిన మాట ప్రకారంగానే తన శాఖలకు సంబంధించిన పనుల్లో జడ్చర్లకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని ప్రకటించారు.జడ్చర్లలో నూతనంగా ఏర్పాటు చేసిన సెట్విన్ సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని గురువారం మంత్రి శ్రహరి,ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగానే మంత్రి మాట్లాడుతూ,రాష్ట్రంలో ముదిరాజు బిడ్డ శ్రీహరి కి మంత్రి పదవి రావాలని మొదటగా ఆడిగిన వ్యక్తి నా సోదరుడు అనిరుద్ రెడ్డేనని గుర్తు చేశారు. తనకు కేటాయించిన నాలుగు శాఖలలో జడ్చర్ల నియోజకవర్గానికి ఏ శాఖ నుంచి నిధులు కావాలన్నా పూర్తిస్థాయిలో కేటాయిస్తానని చెప్పారు. తన సొంత నియోజకవర్గం మక్తల్ వెళ్లాలంటే జడ్చర్ల మీదుగా వెళ్లాలని, అందుకే మొదటగా జడ్చర్ల నియోజకవర్గానికే పూర్తిస్థాయి నిధులు సమకూరుస్తానని హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ముందడుగు వేస్తోంది. ఈ శిక్షణ కేంద్రాల ద్వారా యువతకు టెక్నికల్ స్కిల్స్, స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయి.జడ్చర్లలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం వందలాది నిరుద్యోగులకు ఆశాకిరణంగా నిలుస్తుంది అని అభిప్రాయపడ్డారు. దేశంలోనే తొలిసారిగా చేపలు పట్టే కులానికి చెందిన వ్యక్తికి చేపల శాఖ వచ్చిందని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపపిల్లలను తక్కువగా వదిలి ఎక్కువ వదిలినట్లు లెక్కలు రాసుకొనేవారని విమర్శించారు. అయితే తమ ప్రభుత్వం ఈ పనిని పారదర్శకంగా చేపడుతుందని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న 42 వేల చెరువుల్లో వదలడానికి అవసరమైన రూ.123 కోట్లను సీఎం రేవంత్ రెడ్డి అడిగిన వెంటనే మంజూరు చేసారని తెలిపారు.ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువుల్లో ఈ ఏడాది 82 కోట్ల చేప పిల్లల్ని వదలనున్నట్లు మంత్రి వెల్లడించారు.తర్వాత ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ,జడ్చర్ల యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం తన ప్రధాన లక్ష్యం అన్నారు.స్థానికంగా ఉన్న ప్రతిభావంతులైన యువతకు ప్రాక్టికల్ శిక్షణ అందించి,వారిని స్వయం ఉపాధిలో మేటిగా తీర్చిదిద్దడమే ఈ సెట్విన్ కేంద్రం ఉద్దేశమని వివరించారు.ఇటీవలే నియోజకవర్గానికి ఏటీసీ శిక్షణా కేంద్రం మంజూరైన విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో మరిన్ని శిక్షణా కేంద్రాలను జడ్చర్ల పరిధిలో ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు.సెట్విన్ శిక్షణలో కంప్యూటర్ ట్రైనింగ్ కోర్సులు, ఫ్యాషన్ డిజైనింగ్, బీటీసియన్ బీటీసియన్,లేడీస్ టైలరింగ్,ఎలక్ట్రికల్ కోర్సులు లాంటి వాటికి ఇందులో శిక్షణ ఇవ్వడం జరుగుతుందనీ వెల్లడించారు.ఇప్పటికే ఇందులో 250 సభ్యులు చేరారని, వారిలో ప్రతి బ్యాచ్ కు 3నెలల శిక్షణ ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం మొదటి బ్యాచ్ శిక్షణకు సంబంధించిన ఖర్చు రూ.4.50 లక్షలు తానే భరిస్తానని ప్రకటించారు.ఈ కేంద్రాన్ని నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో మంచి నైపుణ్యం ఉపాధి పొందాలని అనిరుధ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి తోపాటుగా పలువురు ప్రజాప్రతినిధులు,అధికారులు,పార్టీ నాయకులు,యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెన్షన్లను పెంచడంలో సీఎం వైఖరిని నిరసిస్తూ

# ఈ నెల 8వ తేదీన కలెక్టరేట్ ముందు మహా ధర్నా

**చేయూత పెన్షన్ల పెంపు కోసం రేవంత్ సర్కారుపై ఇక ప్రత్యక్ష యుద్ధమే**

**ఈనెల మొత్తం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహోద్యమంతో పెన్షన్ దారుల సత్తాను ప్రభుత్వానికి చాటి చెప్పుతాం**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ**



**ప్రజావినికిడి,(కొత్తూరు):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2023 ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు పెన్షన్ రూ 6000/- పెంచడంలో వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికుల తో పాటు మొత్తం చేయూత పెన్షన్లను రూ 4000/- పెంచడంలో నిర్లక్ష్యం చేస్తున్నందుకుగాను నిరసనగా సెప్టెంబర్ 8వ తేదీన కలెక్టర్ కార్యాలయాల ముందు పెన్షన్ దారులతో పెద్ద ఎత్తున మహాధర్నాను చేపడుతామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ తెలిపారు.
జేపీ దర్గా కొత్తూరు మండలంలో ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తుడుం కిరణ్ మాదిగ అధ్యక్షతన జరిగింది.
ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఇంచార్జిలు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ,ఎం ఎస్ పి రాష్ట్ర సీనియర్ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ,వి హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.వారు మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తర్వాత మరొక మాట మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వైఖరి ఊసరవెల్లిని తలపిస్తుందని అన్నారు.ఎన్నికలకు ముందు మాకు ఓటు వేయండి వచ్చే నెలలోనే పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవిలో కూర్చొని 22 నెలలు గడిచిన రూపాయి పెన్షన్ పెంచకుండా ఘోరంగా మోసం చేయడం జరిగింది.రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల ముఖ్యమంత్రి కాదని నిరూపించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 55 లక్షల పైగా పెన్షన్ దారులు ఉన్నారని విషయం మర్చిపోవద్దని అన్నారు.వారి శక్తి ఏమిటో స్థానిక సంస్థ ఎన్నికల్లో నిరూపితం అవుతుందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు పెన్షన్ పెంచితే తెలంగాణలో రేవంత్ రెడ్డి పెంచకపోవడం దుర్మార్గం అని అన్నారు.తక్షణమే రేవంత్ రెడ్డి పెన్షన్ల పెంపుపై ప్రకటన చేయాలని అలాగే ఎన్నో ఏళ్ల నుండి నూతన పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ల విషయంలో ప్రభుత్వంపై పోరాడడంలో ప్రతిపక్ష పార్టీలన్నీ విఫలమయ్యాయి అన్నారు.అందుకే మందకృష్ణ మాదిగ ముందుకు వచ్చి పెన్షన్ దారుల కోసం పోరాటం చేస్తున్నారని అన్నారు. ఆ పోరాటంలో భాగంగానే సెప్టెంబర్ 8న చలో కలెక్టరేట్, 12న ఎమ్మార్వో కార్యాలయాల ముందు ధర్నా,20 న హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధం , 21నుండి 26 వరకు గ్రామ పంచాయతీల ముందు ధర్నా, 27న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల దిగ్బంధం మొదలగు ఉద్యమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.ఈ పోరాటంలో వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత కార్మికులు గీత కార్మికులు బీడీ కార్మికులు కండరాల క్షీణత కలిగిన వారు అన్ని రకాల పెన్షన్ దారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి,జిల్లాలోని వివిధ మండలాల నాయకులు అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## కొందుర్గు మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

**రూ. 5 కోట్లు 60లక్షల తో హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణానికి హెచ్ఎండిఏ నిదుల ద్వారా మంజూరు**

**రూ.12 లక్షల చొప్పున మూడు అంగన్వాడీ భవనాలు ఎన్ఆర్జీఎస్ నిదుల ద్వారా మంజూరు**

**కల్వర్టులు,వంతెనల మరమ్మత్తులకు భారీగా నిధులు**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
నియోజకవర్గంలోని కొందుర్గ్ మండల కేంద్రంలోని భైరంపల్లి, ఉత్త రాస్ పల్లి,టేకులపల్లి, గంగనగూడెం, తంగేడిపల్లి గ్రామాలలో బ్రిడ్జ్ శెంకుస్థాపనకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ఉత్తరాస్ పల్లి టేకులపల్లి మధ్యన రోడ్డు మరమ్మతులకు రూ.1 కోటి 26 లక్షలు, తంగేళ్లపల్లి,చించోడు గ్రామాల మధ్యన వంతెన నిర్మాణానికి 1 కోటి 98 లక్షలు, అదేవిధంగా రేగడి చిలకమర్రి నుంచి రాంచేంద్రపూర్ మధ్యలోని కల్వర్ట్స్ నిర్మాణాలకు 1 కోటి 10 లక్షలు,తంగేళ్లపల్లి పిడబ్ల్యూడి రోడ్ గంగన్నగూడ రహదారుల పరిధిలో కల్వర్టులు,చిన్న వంతెనల మరమ్మతులకు 1 కోటి 26లక్షలతో పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా రెడ్డి, పీఏసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జితేందర్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి,మాజీ ఎంపీటీసీ మల్లేష్ గౌడ్, అంజిరెడ్డి,నరసింహారెడ్డి మంత్రి మల్లేష్, మల్లేష్ మల్లేష్ సిద్దు కుమార్, వెంకటయ్య,ప్రసాద్ బిర్ల మల్లేష్ మల్లేష్ వెంకటయ్య దామోదర్ రెడ్డి,విక్రంరెడ్డి,సత్యం రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, గోవర్ధన్,నాగరాజు,రాజేందర్ గౌడ్,పద్మారెడ్డి వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తి పనులతో విద్యార్థుల అవస్థలు..

**ప్రమాదాల బారిన పడుతూ ఆసుపత్రి పాలైతున్న విద్యార్థులు..**

**ఓయూ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యంతో నత్తి నడకన పనులు..**

**ఓయూ పరిధిలో భవనాల నిర్మాణానికి కోట్లలో ఖర్చు చేసిన నాణ్యతలేని పనులే**

**ఓయూ అధికారుల అవినీతిపై ఏసీబీ దృష్టి సారించాలని విద్యార్థుల విన్నపం..**





**ప్రజావినికిడి,(హైదరాబాద్):** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో అధికారుల నిర్వహణ అత్యవసరంగా మారింది.అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం కోట్లు కేటాయించిన నాణ్యతతో పనులు చేయకపోవడం ఒక భాగమైతే పనులను నిర్లక్ష్యం చేస్తూ సంవత్సరాలు పొడిగిస్తూ కాలక్షేపం చేస్తున్నానని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.కోట్ల సొమ్ము దుర్వినియోగం జరుగుతుందని ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో శానిటేషన్ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం అడుగడుగునా కనిపిస్తుందని పత్రికలో కథనాలు వచ్చిన అధికారులు,రిజిస్టర్, విసి స్పందించకపోవడంతో విద్యార్థులకు ప్రాణ సంకటంగా మారింది. ఏ గ్రౌండ్ పరిధిలో కోట్లు ఖర్చుపెట్టి రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేశారు అయితే దాని చుట్టూ వర్షం నీరు వెళ్లడానికి ఏర్పాటుచేసిన నాలా అసంపూర్తిగా ఉండడంతో అందులో విద్యార్థులు,ప్రజలు వాకింగ్ చేస్తూ జారి పడుతున్నారు ఇటీవల కాలంలో పలువురు జారి పడటంతో సెక్యూరిటీ సిబ్బంది అంబులెన్స్ పిలిపించి వారిని పంపించి వేశారు.గ్రౌండ్ల అభివృద్ధి పనులు అసంపూర్తిగా ఉన్నాయని ఎక్కడపడితే అక్కడ మట్టిదిబ్బలు పెండింగ్ పనులు దర్శనమిస్తున్నాయని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యం చేస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయకుండా కాలక్షేపం చేస్తున్నారని కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నాసిరకంగా చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కాంట్రాక్టర్లకు కోట్లు తెచ్చిపెట్టే ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధి పనులు అన్నట్లుగా ఇంజనీరింగ్ అధికారులు కూడా కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతూ నాసిరకం పనులను కూడా క్వాలిటీ కంట్రోల్ లో పాస్ చేస్తూ బిల్లులు అందిస్తున్నారని వాస్తవానికి ఓయూ పరిధిలో బిల్డింగ్ల నిర్మాణాలలో భారీగా అవకతవకలు జరిగాయని కాంట్రాక్టర్లు నాసిరకంగా నిర్మాణ పనులు చేస్తున్న అధికారులు పట్టించుకోకుండా లంచాలకే పరిమితమయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. ఏది ఏమైనా ప్రభుత్వ పనులు అంటే నాసిరకానికి పెట్టింది పేరుగా మారింది పరిస్థితి.అందుకోసమే 20 సంవత్సరాలు కాగానే ప్రభుత్వ భవనాలను పూర్తిగా



తొలగించి మళ్లీ నిర్మాణాలు చేస్తున్నారు అంటే ఎంత నాణ్యత పాటిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అధికారులు పూర్తిగా లంచాలు తీసుకొని ఓయూ ను అస్తవ్యస్తంగా వ్యవస్థను మార్చేశారని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై వెంటనే వీసీ స్పందించి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

## గణనాధుని సేవలో జంపన ప్రతాప్



**ప్రజావినికిడి,(సికింద్రాబాద్):** ఆరో వార్డు రెడ్డి కంపౌండ్ బస్తీ లోని గణేష్ మండపంలో బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు మండప నిర్వాహకులు జంపన ప్రతాప్ కు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువా తో సత్కరించారు.
అదేవిధంగా మర్రి రాం రెడ్డి కాలనీ లో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం లో కాలనీ వాసులు,మాల్యాద్రి ఆహ్వానం మేరకు బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండప నిర్వాహకులు జంపన ప్రతాప్ ను శాలువా తో సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో టి.ఎన్ మురారీ,సంపత్ కుమార్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలి..



**ప్రజావినికిది,(సికింద్రాబాద్):** బోయిన్ పల్లి లో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ ను బయటకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు.దీంతో కాసేపు పోలీస్ లకు,బీఆర్ ఏస్ కార్యకర్తల మధ్య తోపులాట చోటు చేసుకుంది.ఎల్లారెడ్డి లో వరద ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ముందస్తు గా మాజీ ఎమ్మెల్యే సురేందర్ ను అర్ధ రాత్రి నుండే బోయిన్ పల్లి భావన కాలనీ ఇంటి వద్ద హౌస్ అరెస్ట్ చేశారు. సురేందర్ మాట్లాడుతూ,గాలి మోటర్ లో వచ్చి గాలి మోటార్ లో వెళతాం అంటే కుదరదని,వరద లతో నష్టపోయిన ప్రతి రైతు ను అదుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని మాజీ ఎమ్మెల్యే సురేందర్ హెచ్చరించారు.అక్రమ హౌస్ అరెస్ట్ లతో మమ్మల్ని ఆపలేరు అంటూ పోలీస్ ల తీరు పై మండిపడ్డారు.ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు.ప్రతి పక్షాల నోర్లు మూయించి ఏమి సాధిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రేవంత్ పర్యటన లో వరద లో నష్టపోయిన రైతుల కు 200 కోట్ల ప్యాకేజి ప్రకటించాలని కోరారు.లేదంటే ప్రభుత్వం పై నిరసన లు,ధర్నా లు చేస్తామని హెచ్చరించారు.

## యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేసిన మహనీయులు మహమ్మద్ ప్రవక్త

**ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..**

**మిలాద్ ఉన్ నబీ సందర్బంగా కింగ్ ప్యాలెస్ లో ఘనంగా విందు కార్యక్రమం**

**హాజరైన ఎమ్మెల్సి నవీన్ కుమార్ రెడ్డి.. విందు ఏర్పాటు చేసిన మైనారిటీ నేత గౌస్ జానీ..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
నీతి,నిజాయితీ, సేవాతత్పరత, సత్యసంధత, విశ్వసనీయత ఆయనకు ఉగ్గుపాలతోనే అలవడి
యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేసిన మహనీయులు మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలయ్ వ సల్లం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి కీర్తించారు. మిలాద్ ఉన్ నబీ సందర్బంగా షాద్ నగర్ పట్టణంలో కింగ్ ప్యాలెస్ లో మైనారిటీ నేత గౌస్ జానీ ఏర్పాటు చేసిన విందుకు హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కొత్తూరు కౌన్సిలర్ మాదారం నర్సిమా గౌడ్,మాజీ కౌన్సిలర్ బీ ఎస్ సుధీర్ మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గౌడ్ జాతీయ ఇచ్చిన విందుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలయ్ వ సల్లం ప్రజల మనసులు చూరగొని 'సాదిఖ్ 'గా, 'అమీన్' గా పిలవబడ్డారనీ, ఆయన బోధలు యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేశాయన్నారు.నాటి యావత్ అరేబియా ద్వీపకల్పమంతా ఆయన బోధనలకు ఆకర్షిత మైందనీ ఫలితంగా సమస్త దుర్మార్గాలూ అంతమయ్యాయనీ వివరించారు. అసత్యం,అవినీతి, అక్రమాలు,దోపిడి, సారాయి,జూదం,వడ్డీ, అంటరానితనం, హత్యలు, అత్యాచారాలు అన్నీ సమసి పోయానీ,స్త్రీ అంగడి సరుకు అన్న భావన నుంచి,స్త్రీని గౌరవించనిదే దైవప్రసన్నత దుర్లభమన్న విశ్వాసం వేళ్ళూనుకుందనీ అన్నిరకాల చెడులు, అసమానతలుఅంతమై పొయ్యాయనీ ముస్లిం సమాజ స్థాపనకు మంచికి ఆయన మార్గదర్శకుడు అని నవీన్ రెడ్డి కొనియాడారు.



## టీడబ్ల్యూజేఎఫ్ న్యాయ సలహాదారులుగా ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ షాద్ నగర్ డివిజన్ న్యాయ సలహాదారుగా, ప్రముఖ సీనియర్ న్యాయవాది కంచి రాజగోపాల్ వ్యవహరిస్తారనని టిడబ్ల్యూజేఎఫ్ షాద్ నగర్ అధ్యక్ష కార్యదర్శులు జే. రాఘవేందర్ గౌడ్, నరేష్, జిల్లా కమిటీ సభ్యులు లక్కాకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డిలు తెలిపారు.గురువారం జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ షాద్ నగర్ డివిజన్ సభలో ఈ అంశాన్ని వారు మీడియా ప్రతినిధులకు సంఘం సభ్యులకు వెల్లడించారు. జర్నలిస్టులకు వెన్నుదన్నుగా అనేక సందర్భాల్లో న్యాయ సలహాలు,సూచనలు అందజేస్తూ తన వంతు సామాజిక దృక్పథంతో వ్యవహరిస్తున్న కంచి రాజగోపాల్ న్యాయ



సలహాదారుగా ఉంటారని వారు పేర్కొన్నారు. జర్నలిస్టులు వృత్తిరీత్యా అనేక సందర్భాల్లో అనేక వార్తల సేకరణలో ముందుకు సాగే దశలో వృత్తిపరమైన ఇబ్బందులు,న్యాయ సమస్యలు ఎదురవుతూ ఉంటాయని అయితే వీటిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ గురువారం జేపీ దర్గాలో జరిగిన సమావేశాల సందర్భంగా జర్నలిస్టులకు ఈ విషయం తెలియజేశారు. జర్నలిస్టులకు తన వంతు న్యాయ సూచనలు సలహాలు అందించడానికి తను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్ పేర్కొనడం విశేషం.ఈ సందర్భంగా కంచి రాజగోపాల్ కు పలువురు జర్నలిస్టు సంఘం నాయకులు, జిల్లా సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

## షాద్ నగర్,కొత్తూరు,నందిగామలలో గణపతి నవరాత్రి ఉత్సవాలు

**గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,పలువురు నేతలు**

**పలు గణపతి మండపాల వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమం గావించిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఏ పని ప్రారంభించాలన్నా ముందుగా విఘ్నాలకు అధిపతి అయిన వినాయకుడిని పూజించడం సంప్రదాయం అని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్,కొత్తూరు నందిగామ,మొదళ్లగూడ గ్రామాలలోని పలు వినాయక మండపాలను గురువారంరోజు సందర్శించారు.పలు గణపతి మండపాలలో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని మండపాల నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. అనంతరం మండపాల వద్ద జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని గణనాథుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం గావించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ సాక్షాత్తు తల్లిదండ్రులతోనే ప్రథమ



పూజ నిర్వహించుకున్న గణపతి, గరిక సమర్పించిన మాత్రాననే మన కోరికలన్నీ నెరవేరుస్తాడని, గణనాథుని అనుగ్రహం వలన ప్రజలందరూ సుఖ సంతోషాలతో వెలుగొందాలని ఆకాంక్షిస్తూ, నవరాత్రుల సందర్భంగా మండపాలలో గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను కూడా దిగ్విజయంగా చేస్తున్న నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్



గౌడ్,వంకాయల నారాయణరెడ్డి,పలువురు నాయకులు మరియు మాజీ ప్రస్తుత ప్రజాప్రతినిధులు జిల్లెల వెంకటరెడ్డి,వంకాయల రామ్ రెడ్డి,బాల్ రెడ్డి,మాదారం నర్సిములు గౌడ్,సోమ్లా నాయక్,దామోదర్ రెడ్డి,కట్న మాదవి రవీందర్,చంద్రపాల్ రెడ్డి,శ్రీకాంత్ గౌడ్,కొమ్ము వెంకటయ్య,స్వామి,
శివచారి,శ్రీశైలం,బిలాల్ రమేష్ గౌడ్,రుక్కుమ్,దినేష్ సాగర్,అభిలాష్,నుమదీర్,పాండు,శ్రీరావ్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుడు శోభా యాత్ర..



**సెప్టెంబర్: 4 ప్రజావినికిడి:**
అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలోని బీసీ కాలనీలో గణపతి నవరాత్రులను అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం గణపతి శోభాయాత్ర కార్యక్రమాన్ని కోలాటాలతో డిజె చప్పుళ్ల నడుమ నృత్యాలు చేస్తూ ఘనంగా గణపతికి వీడ్కోలు పలికారు. నవరాత్రులు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించామని, ప్రతి ఏడాది కులమతాలకు అతీతంగా పండుగ నిర్వహిస్తామని పేర్కొన్నారు. గణనాథుడు విగ్రహాన్ని అందించిన శీలం నాగేంద్రబాబు దంపతులకు, అన్నదానం కార్యక్రమం ఏర్పాటుచేసిన కంటు లాజర్ దంపతులకు కాలనీ ప్రజలు అభినందన తెలిపారు. భవిష్యత్తులో కూడా మంచి కార్యక్రమాలను నిర్వహించాలని, హిందూ సాంప్రదాయ పద్ధతులను కొనసాగించాలని కోరారు. ఈ శోభాయాత్రలో కాలనీ మహిళలు ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం..
## నిందితుడికి 22 ఏళ్ల జైలుశిక్ష

నల్లగొండ**సెప్టెంబర్: 4 ప్రజావినికిడి:**



నల్లగొండ జిల్లాచండూరు మండలం దోనిపాముల గ్రామానికి చెందిన నిందితుడు తిప్పర్తి యాదయ్య మైనర్ బాలికపై ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో లైంగిక దాడికి పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాధితురాలు తల్లి 2016 డిసెంబర్ 18వ తేదీన ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై వివిధ సెక్షన్ల కింద పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకన్న గౌడ్ తెలిపారు. విచారణ అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా గురువారం కోర్టు అత్యాచారం కేసుల కోర్టు నిందితున్ని దోషిగా నిర్ధారించి, వివిధ సెక్షన్ల కింద చట్టం ప్రకారం 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.25 వేల జరిమానా మొత్తం కలిపి 22 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.35 వేల జారీనామా విధించారు.
బాధితురాలికి రూ.10 లక్షల రూపాయల పరిహారంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందించాలని తీర్పు వెలువరించిందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కేసులో పూర్తి సాక్ష్యాధారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రమేష్ కుమార్ సిఐ, భాస్కర్ రెడ్డి యస్.ఐ, ప్రాసిక్యూషన్‌కు సహకరించిన నల్గొండ డిఎస్పి, కే శివరాంరెడ్డి, చండూరు సిఐ ఆదిరెడ్డి, యస్.ఐ వెంకన్న,పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్, సిడిఓ రామాంజనేయులు అధికారులు,లీగల్ ఆఫీసర్ భరోసా సెంటర్ కె.కల్పన, పి.నరేందర్, ఎన్.మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

### గణేష్ నిమజ్జనానికి 30వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు..

హైదరాబాద్ **సెప్టెంబర్: 4 ప్రజావినికిడి:**
నిమజ్జనానికి భారీ బందోబస్తు హైదరాబాద్ పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ జోన్ల వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. సమావేశాల్లో అధికారులకు వినాయకుడి నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏర్పాలు చేసిన విగ్రహాలను త్వరగా నిమజ్జనం చేసేలా ఆయా మండపాల నిర్వాహకులతో సమావేశమై మార్గనిర్ధేశం చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ పోలీస్ విభాగాల నుండి దాదాపు 19,000 మంది, జిల్లాల నుండి 8,500 మంది పోలీసులు, 42 ప్లాటూన్లు, 10 సీఏపీఎఫ్ కంపెనీలు, ఆక్టోపస్ బృందాలను నిమజ్జనం బందోబస్తుకు వినియోగించనున్నారు. మొత్తం 30,000మంది పోలీసులను వినాయకుడి నిజ్జనానికి వినియోగిస్తున్నారు. వీటికి తోడు నిమజ్జన ఊరేగింపులను సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లు, క్యూఆర్ కోడ్ ఆధారిత స్టిక్కర్లతో పర్యవేక్షించనున్నారు. నగరంలోని 10,900 గణేష్ మండపాలకు ఆన్‌లైన్‌లో అనుమతులు ఇచ్చారు, వీటిని నిర్వాహకులు త్వరగా నిమజ్జనం చేసేలా సమయం ఇచ్చారు, వాటికి జియో ట్యాగింగ్ చేయడంతో నిమజ్జనం త్వరగా పూర్తిచేయించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# జస్టిస్ సుదర్శన్ రెడ్డి ను ఉప రాష్ట్రపతిగా ఎన్నుకోండి

(నాంపల్లి):**సెప్టెంబర్: 4 ప్రజావినికిడి:**
భారత రాజ్యాంగం, ప్రాథమిక హక్కులను సమర్థించే ప్రతిపక్షాల కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిను ఎన్నుకోవాలని పార్లమెంట్ సభ్యులకు సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నరసింహ విజ్ఞప్తి చేసారు. హైదరాబాద్,బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఈ.టి. నరసింహ మాట్లాడుతూ, నిరంకుశ నియంతృత్వ పాలన నుండి భారతదేశాన్ని రక్షించడానికి, భారత రాజ్యాంగం అలాగే న్యాయవ్యవస్థలో ఆయన గొప్ప అనుభవం ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి అత్యంత తగిన వ్యక్తిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉన్నాడని చెప్పారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యాంగాన్ని రక్షించాలని, పౌర ప్రజాస్వామిక హక్కులు కాపాడబడాలని జరుగుతున్న పోరాటంలో నిజాయితీగా తన బాధ్యతను నిర్వహిస్తున్నారని, గతంలో తను న్యాయమూర్తిగా ఉన్న సందర్భంలో ప్రజాస్వామ్యం దృక్పథం కలిగి రాజ్యాంగాన్ని ఎత్తిపడుతూ పౌరుల హక్కులను కాపాడడం కోసం తీర్పులు ఇవ్వడం జరిగిందని గుర్తు చేసారు. గతంలో సల్వాజుడుం రద్దు చేయాలనీ జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఇచ్చిన తీర్పు పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉద్దేశించి ఈయన అర్బన్ నక్సలైట్ అని, అలా తీర్పు ఇవ్వకపోతే ఈపాటికి నక్సలిజం అంతమైపోయేదని చెప్పడం దుర్మార్గమని, సల్వాజుడుం అనధికార పోలీస్ వ్యవస్థ నెలకొల్పిన హింసాత్మక సంస్థ అని



అమిత్ షా కు తెలియదా అని ప్రశ్నించారు. భారతదేశంలోని అత్యంత విశిష్టమైన ప్రగతిశీల న్యాయనిపుణులలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఒకరని,దేశ సామాజిక,ఆర్థిక, రాజకీయ న్యాయం రక్షించడంలో సుప్రీం కోర్ట్ న్యాయమూర్తిగా కీలక పాత్ర పోషించారని గుర్తు చేసారు.ఇటువంటి వ్యక్తిని ఉప రాష్ట్రపతిగా గెలిపించుకోవడం ద్వారా రాజ్యసభలో ఇటు బయట రాజ్యాంగబద్ధంగా జరిగే ప్రక్రియ విజయవంతంగా కొనసాగించగలగా శక్తి సామర్థ్యాలు ఉన్న వ్యక్తి ప్రమాదంలో పడిన ఈ భారత దేశ స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలను కాపాడటంలో తన బాధ్యతను నిర్వహిస్తాడని అన్నారు.పార్లమెంట్ సభ్యులు అందరు ప్రతిపక్షాల కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇచ్చి గెలిపించాలని ఈ.టి. నరసింహ కోరారు. అనంతరం ఇటీవలే జరిగిన సిపిఐ రాష్ట్ర మహాసభలలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన హైదరాబాద్ పాతబస్తీ కి చెందిన సిపిఐ రాష్ట్ర నేత ఈ.టి.నరసింహ ను హైదరాబాద్ హైదరాబాద్ జిల్లా సమితి శాలువా గజమాలతో ఘనంగా సన్మానించింది. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఛాయాదేవి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్,సహాయ కార్యదర్శి కమతం యాదగిరి,జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రమోహన్ గౌడ్,పడాల నలిని, నేర్లకంటి శ్రీకాంత్, కాంపల్లి శ్రీనివాస్, షేక్ శంషుద్దీన్,మామిడిచెట్ల వెంకటస్వామి, మహమ్మద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలి :టిడిపి





చింతకాని/**సెప్టెంబర్: 4 ప్రజావినికిడి:**
చింతకాని మండలం లచ్చగూడెం మరియు నేరడ గ్రామాల్లో పత్తి మరియు పెసర పూర్తిగా దెబ్బతిన్న పంటలను చింతకాని మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పొలాల్లో పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా టిడిపి పార్లమెంటరీ పార్టీ అడ హక్ కమిటీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం గురువారం మాట్లాడుతూ తుఫాన్లు భారీ వర్షాలకు కారణంగా జిల్లాలో పత్తి పెసరవేసిన రైతులు దారుణంగా దెబ్బతిన్నారని కోతకు వచ్చిన పెసర పూర్తిగా సర్వనాశనం అయిపోయి భోజరాలైందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అధికారులు చేత సర్వే చేపించి రైతాంగానికి నష్టపరిహారం అందించాలని కోరారు తరువాత చింతకాని మండల వ్యవసాయ అధికారి మానస కి ఫోన్ చేసి తక్షణమే పంటల నష్టాన్ని ప్రభుత్వానికి తెలియజేసే విధంగా కోరినారు మరియు జిల్లా తెలుగు రైతు జిల్లా నాయకులు మందడపు సుధాకర్ మాట్లాడుతూ నష్టపోయిన పెసర పంటను మార్పిడి ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని అలాగే దెబ్బతిన్న పెసర పంటకు ఎకరాకు 15000 రూపాయలు అలాగే పత్తి పంటకు 20 వేల రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని అలాగే పంట బీమా పథకాన్ని అమలు చేసి రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ ద్వారా సహాయం అందే విధంగా చేయాలని వారు డిమాండ్ చేశారు అలాగే నష్టపోయిన బాధిత రైతులను కౌలు రైతుల సమస్యలను వినడం జరిగినది అనంతరము పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని చింతకాని తాసిల్దార్ కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల
శ్రీనివాసరావు బోనకల్ మండల టిడిపి అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చింతకాని మండల టిడిపిమాజీ అధ్యక్షులు నున్న తాజుద్దీన్ ఉపాధ్యక్షులు నమ్మక రామారావు మండల రైతు నాయకులు పెంట్యాల రామారావు సీనియర్ నాయకులు న నక గోపాలరావు గంట సత్యనారాయణ గురజాల మాధవ తాళ్లూరు శేషయ్య తాళ్లూరి రాము ముప్పాళ్ళ కోటయ్య దాసరి లక్ష్మీ నరసయ్య కిషోర్ చౌదరి పగిడిపల్లి పానకాలు ఏసు పోగు రాంబాబు ముప్పాళ్ళ కోటయ్య కొనకంచి లక్ష్మీనారాయణ సురేషు తదితర రైతులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గ్రామ రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీ నీ నిలబెట్టుకున్నాం...

### మంత్రి పొంగులేటి.

ఖమ్మం/**సెప్టెంబర్: 4 ప్రజావినికిడి:**
రాష్ట్రంలో గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని గ్రామపాలనాధికారుల(జీపీవో) నియామకంతో నిలబెట్టుకున్నామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూ సమస్యలపై తెలంగాణ ప్రజానీకానికి, రైతాంగానికి మరింత మెరుగైన సేవలందించడానికి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రెవెన్యూ సేవలను గ్రామ స్థాయి వరకు అందించడానికి జీపీవో సేవలను ఒకటి, రెండు రోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఈ నెల 5న శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సాయంత్రం 4 గంటలకు జీపీవోలకు హైటెక్స్‌లో నియామక పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. గురువారం సచివాలయంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడారు. జీపీవోలుగా విధులు నిర్వహించడానికి ఆసక్తి చూపిన వీఆర్వో, వీఆర్ఏలకు రెండు విడతల్లో నిర్వహించిన రాత పరీక్షల్లో 5,106 మంది ఎంపికయ్యారని మంత్రి తెలిపారు. వీరి రాకతో గ్రామ స్థాయిలో ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత బాగా అందుతాయన్నారు. ఆనాటి ప్రభుత్వ పెద్దలు చెబితే వినలేదన్న అక్కసుతో వీఆర్వో, వీఆర్ఏల వ్యవస్థను రద్దు చేశారని, ఈ చర్య వలన గ్రామీణ ప్రాంతాల్లో సామాన్యులకు రెవెన్యూ సేవలు దూరమయ్యాయని



ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రెవెన్యూ సేవలు గ్రామ స్థాయి వరకు అందించాలనే లక్ష్యంతో గ్రామపరిపాలనాధికారులను నియమిస్తున్నామన్నారు. చారిత్రాత్మకమైన భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టామన్నారు. రెవెన్యూ, సర్వే విభాగానికి మధ్య అవినాభావ సంబంధం ఉందని, సర్వే విభాగం బలోపేతం తోనే రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందించ గలుగుతామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సర్వే విభాగాన్ని బలోపేతం చేస్తున్నామని, గత పదేళ్ళలో సర్వే విభాగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇందుకు అవసరమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను కూడా వచ్చే నెల మొదటి వారంలోగా అందుబాటులోకి తీసుకురాబోతున్నామని ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే మొదటి విడతలో 7 వేల మందికి శిక్షణ ఇవ్వడం, అర్హత పరీక్ష నిర్వహించడం పూర్తయినట్లు వివరించారు. 40 రోజుల పాటు నిర్వహిస్తున్న అప్రెంటిస్ శిక్షణ కూడా త్వరలో పూర్తి చేసుకోబోతున్నారని తెలిపారు. గత నెల 18వ తేదీ నుంచి రెండవ విడతలో మూడు వేల మందికి 21 జిల్లాల్లో శిక్షణ ప్రారంభించినట్లు తెలిపారు.

# విఘ్నేశ్వరుని లడ్డు ని కైవసం చేసుకున్న బ్రహ్మానంద రెడ్డి దంపతులు..





**ప్రజావినికిడి,(నాగోల్):**



వినాయకనవరాత్రులు ఘనంగా పూజలు అందుకున్న విఘ్నేశ్వరుడి లడ్డు నుకైవసం చేసుకున్న కే సి రెడ్డి పద్మా రెడ్డి బ్రహ్మానంద రెడ్డి దంపతులు ఆ మహా గణనాథుడి లడ్డుని మేము వేలం పాటలో మాకు ఆ లడ్డు రావడం అదృష్టంగా భావిస్తున్నామని ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు మాపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాము ఆ గణనాధుని కృప మాపై ఉన్నందున ఈ లడ్డు మాకు దక్కిందని చాలా సంతోషంగా ఉందని కేసిరెడ్డి పద్మా రెడ్డి,బ్రహ్మానంద రెడ్డి..అన్నారు.లడ్డుని దక్కించుకున్న తర్వాత బ్యాండ్ మేళాలతో ఆట పాటలతో వారి స్వగృహానికి చెరుకుని పూజ మందిరంలో వినాయక లడ్డుని ఉంచారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక






# అల్లరి నరేష్ 'ఆల్కహాల్' టీజర్ రిలీజ్

అల్లరి నరేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఆల్కహాల్. ఈ సినిమాకు మెహర్ రాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్టైనమెంట్స్, శ్రీకర స్టూడియోస్, ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌లపై నాగవంశీ, త్రివిక్రమ్ భార్య సాయి సౌజన్య సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుగుతుంది. అయితే తాజాగా ఈ మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. మందు తాగాని వ్యక్తితో బలవంతంగా మందు తాగిపిస్తే.. ఆ తర్వాత జరిగిన పరిణామలు ఏంటి అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుంది. కామెడియన్ సత్యతో పాటు రుహాని శర్మ, నిహారిక ఎన్ఎమ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# నెట్‌ఫ్లిక్స్‌లో శ్రద్ధా శ్రీనాథ్ కొత్త వెబ్ సిరీస్.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!

శ్రద్ధా శ్రీనాథ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ ది గేమ్: యూ నెవర్ ప్లే అలోన్ . ఈ సిరీస్‌కు రాజేష్ ఎం. సెల్వా దర్శకత్వం వహిస్తుండగా.. సంతోష్ ప్రతాప్, చాందిని, శ్యామ హరిణి, బాలా హసన్, సుభాష్ సెల్వం, వివియా సంత, ధీరజ్, మరియు హేమ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అప్లాజ్ ఎంటర్టైన్‌మెంట్ నిర్మిస్తుంది. తాజాగా ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ తేదీని చిత్రబృందం ప్రకటించింది. ఈ వెబ్ సిరీస్ అక్టోబర్ 2, 2025 నుంచి తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది.ఈ సిరీస్ ఒక గేమ్ డెవలపర్ జీవితం చుట్టూ తిరుగుతుంది. శ్రద్ధా శ్రీనాథ్ పోషించిన ఈ పాత్ర తనపై జరిగిన ఒక సామూహిక దాడి వెనుక ఉన్నవారిని కనిపెట్టడానికి ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో ఆమెకు డిజిటల్ ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లను, రహస్యాలను ఈ థ్రిల్లర్ సిరీస్ చూపిస్తుంది. ఈ సిరీస్ థ్రిల్లర్‌గా మాత్రమే కాకుండా, మనం నివసించే డిజిటల్ ప్రపంచం, రహస్యాలు, మరియు మారుతున్న సంబంధాలను కూడా ప్రతిబింబిస్తుంది.



# హీరోయిన్ కాకుంటే రాశీ ఖన్నా ఏమయ్యేదో తెలుసా..

## అదే తన డ్రీమ్ అట..!

ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలుగుతున్నరాశీ ఖన్నాకి సంబంధించిన ఆసక్తికర విషయం నెట్టింట వైరల్ అవుతుంది. నటన అనేది తన గోల్ కాదని, ఐఏఎస్ ఆఫీసర్ కావాలని ఎన్నో కలలు కన్నానని చెప్పుకొచ్చింది. చదువులో ఎప్పుడూ ముందు వరుసలో నిలిచిన ఈ ఢిల్లీ అమ్మాయి, జీవితంలో టర్నింగ్ పాయింట్స్ గురించి ఊహించలేదు. 1990 నవంబర్ 30న ఢిల్లీలో జన్మించిన రాశి ఖన్నా, చిన్నప్పటి నుంచే పాఠశాలలో టాపర్‌గా నిలిచేది. ఢిల్లీ యూనివర్సిటీలో ఇంగ్లీష్ లిటరేచర్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసింది. డిగ్రీ చదువుతున్న సమయంలోనే కొంతకాలం అడ్వర్టైజ్మెంట్ ఏజెన్సీ కోసం కాపీ రైటింగ్ కూడా చేసింది. అదే సమయంలో ఐఏఎస్ కావాలన్న స్వప్నాన్ని గుండెల్లో పెట్టుకుని ముందుకు సాగింది. కానీ జీవితంలో ఊహించని మలుపులతో నటన వైపు వచ్చేసింది.డిగ్రీ చదువుతున్న సమయంలోనే మోడలింగ్ అవకాశాలు వచ్చిన రాశి, తక్కువ సమయంలోనే వెండితెరపై అడుగుపెట్టింది. 2013లో సుజిత్ సర్కార్ దర్శకత్వంలో వచ్చిన 'మద్రాస్ కేఫ్' ద్వారా బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇందులో జాన్ అబ్రహం భార్యగా నటించిన ఈమెను ప్రేక్షకులు గుర్తుపెట్టుకున్నారు. 2014లో నాగశౌర్యతో కలిసి నటించిన 'ఊహలు గుసగుసలాడే' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది రాశి ఖన్నా. ఆ తర్వాత 'మనమ్', 'తొలిప్రేమ', 'వెంకీ మామ', 'ప్రతిరోజూ పండగే', 'సర్దార్', 'థాంక్యూ' వంటి చిత్రాల్లో నటించి క్లాస్ అండ్ మాస్ ప్రేక్షకుల మన్ననలు పొందింది. ఐఏఎస్ ఆఫీసర్ అవ్వాలన్న కలను పక్కన పెట్టి, ఇప్పుడు ఒక్కో చిత్రానికి కోటికి పైగా పారితోషికం తీసుకుంటున్న రాశి ఖన్నా, తమిళ్, హిందీ ఇండస్ట్రీలలో కూడా తన స్థానాన్ని కల్పించుకుంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో కలిసి 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంలో నటిస్తోంది. ఇటీవల పవన్ బర్త్‌డే సందర్భంగా షూటింగ్ సెట్స్‌లో నుంచి ఒక ఫోటో లీక్ చేసి ఫ్యాన్స్‌కి మంచి కిక్ ఇచ్చింది. మొత్తానికి రాశీ ఖన్నా డ్రీమ్ గోల్ చాలా పెద్దదే అని తెలుసుకొని ఫ్యాన్స్ అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# అందాలతో ఆగం చేస్తున్న అనన్య..

## గ్లామర్ సెగలు తట్టుకోవడం కష్టమే!

అందాల చిన్నది తెలుగు బ్యూటీ అనన్య నాగళ్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ అమ్మడు ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ, తన గ్లామర్‌తో నెట్టింట సెగలు పుట్టిస్తుంటుంది. తాజాగా మరోసారి తన అందంతో కుర్రకారుకు బాణాలు విసిరింది.మల్లేశం సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ, మొదటి సినిమాతోనే తన అందం, నటనతో ప్రతి ఒక్కరి మనసు దోచుకుంది. దీంతో ఈ అమ్మడుకు మంచి గుర్తింపు లభించింది. ఇక ఈ మూవీ తర్వాత ఏకంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలోనే ఛాన్స్ కొట్టేసింది ఈ ముద్దుగుమ్మ.పవన్ కళ్యాణ్ వకీల్ సాబ్ సినిమాలో ఛాన్స్ కొట్టేసి, అందులో ఓ అమాయకపు అమ్మాయి పాత్రలో నటించి, తన నటనతో ఎంతో మదిని ఆకట్టుకుంది. ఏ మూవీతో రానీ క్రేజ్ ఈ అమ్మడుకు వకీల్ సాబ్‌తో వచ్చిందని చెప్పవచ్చు. ఇక ఈ మూవీ తర్వాత అనన్య లైఫ్ టర్న్ అయ్యిందనే చెప్పాలి.ఈ మూవీ తర్వాత వరసగా ఆఫర్స్ అందుకుంటూ దూసుకెళ్తుంది. ప్రస్తుతం ఈ చిన్నది పలు సినిమాల్లో నటిస్తున్నట్లు సమాచారం. ఇక సినిమాల విషయం ఎలా ఉన్నా, ఈ బ్యూటీ మాత్రం సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్‌గా ఉంటుంది.వరస ఫొటో షూట్ తో కుర్రకారు మనసు దోచేస్తుంది.తాజాగా ఈ ముద్దుగుమ్మ తన ఇన్ స్టాలో క్రేజీ ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఈ చిన్నది, బ్రౌన్ టాప్, బ్లాక్ జీన్స్ ధరించి అదిరిపోయే స్టిల్స్ ఇచ్చింది. చెట్ల మధ్య క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ ఉన్న ఈ ఫొటోస్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటున్నాయి.






# ఓటీటీలోకి రజనీకాంత్ 'కూలీ'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!

సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటించిన కూలీ చిత్రం తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా సెప్టెంబర్ 11 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాకు లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించగా.. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మించాడు. ఈ చిత్రంలో నాగార్జున, ఆమిర్ ఖాన్, ఉపేంద్ర, సత్యరాజ్, శృతిహాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం దాదాపు రూ.600 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.ఈసినిమా కథ విషయానికి వస్తే.. సైమన్(అక్కినేని నాగార్జున) పేరు మోసిన స్మగ్లర్. ఓ షిప్‌యార్డ్‌ని అడ్డాగా చేసుకొని తన కార్యకలాపాలు కొనసాగిస్తుంటాడు. స్మగ్లగూడ్స్, బంగారం ఇల్లీగల్‌గా ఎగుమతీ, దిగుమతులు అతని వృత్తి. అతని అనుంగు అనుచరుడు దయాళ్(సౌబిన్ షాహిర్). సైమన్ ఇల్లీగల్ యాక్టివిటీస్ అన్నీ ఇతని కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. మహాక్రూరుడు. ఇదిలావుంటే.. మరణించిన జంతువుల క్రిమేషన్ కోసం రాజశేఖర్(సత్యరాజ్) ఓ ఎలక్ట్రిక్ ఛైర్‌ని తయారు చేస్తాడు. ఇలాంటి ఛైర్ కారణంగా మంచితోపాటు చెడు కూడా జరిగే అవకాశం ఉందంటూ ప్రభుత్వ ప్రతినిధులు అభిప్రాయపడతారు. దాంతో ఆ ఛైర్‌ని మార్కెట్‌లోకి తెచ్చేందుకు గవర్నమెంట్ పర్మిషన్ రాదు. తన శ్రమంతా వృథా అయిపోతుందనుకొని రాజశేఖర్ బాధ పడుతున్న సమయంలో అతనికి సైమన్ నుంచి కబురు వస్తుంది. తాను చంపిన శవాలను బూడిద చేసేందుకు ఆ ఛైర్ కావాలంటాడు సైమన్. సహకరించపోతే కూతుళ్లను చంపుతానని బెదిరిస్తాడు. దాంతో కుటుంబం కోసం తప్పక సైమన్‌తో చేయి కలుపుతాడు రాజశేఖర్. సైమన్ చంపిన శవాలను ఆ కుర్చీ సహాయంతో బూడిద చేస్తుంటాడు. తన కుమార్తె ప్రీతి(శ్రుతిహాసన్) రాజశేఖర్‌కు ఈ విషయంలో సహాయం చేస్తుంటుంది. ఇదిలావుంటే.. ఉన్నట్టుండి రాజశేఖర్ మరణిస్తాడు. ఆ మరణవార్త విన్న రాజశేఖర్ ప్రాణస్నేహితుడు దేవా(రజనీకాంత్) షాక్ అవుతాడు. రాజశేఖర్‌ది సహజ మరణం కాదని, అతన్ని కొట్టి చంపారని దేవాకు తెలుస్తుంది. అంతేకాక, రాజశేఖర్ కుమార్తెలు ముగ్గురూ కూడా ప్రమాదంలో ఉన్నారని దేవాకు తెలుస్తుంది. దాంతో తన స్నేహితుడి పిల్లలకు దేవా అండగా నిలుస్తాడు. అసలు రాజశేఖర్‌ని చంపిందెవరు? రాజశేఖర్ పిల్లల్ని దేవా ఎలా కాపాడాడు? అసలు ఈ దేవా ఎవరు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613